ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -201 | పేజీలు - 8 | వెల - 03/- | గురువారం 30 అక్టోబర్ 2025



## రఫేల్ యుద్ధ విమానంలో
# రాష్ట్రపతి విహారం

అంబాలా ఎయిర్‌బేస్‌లో గగన విహారం

హర్యానాలోని అంబాలా ఎయిర్‌బేస్‌లో ప్రత్యేక సార్టీ

పైలట్ యూనిఫాంలో గగన విహారం చేసిన భారత ప్రథమ పౌరురాలు


వాయుసేన సామర్థ్యాలపై విశ్వాసాన్ని చాటిన రాష్ట్రపతి

'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ జెట్ల కీలక పాత్ర

గతంలో సుఖోయ్-30 విమానంలోనూ ప్రయాణించిన ముర్ము

**అక్టోబర్, 29,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. హర్యానాలోని అంబాలా వాయుసేన స్థావరం నుంచి ఆమె ఈ ప్రత్యేక సార్టీలో పాల్గొన్నారు. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో కీలక పాత్ర పోషించిన రఫేల్ జెట్‌లో రాష్ట్రపతి ప్రయాణించడం

మిగతా 2లో.




# పెనువిపత్తును మిగిల్చిన మొంథా

ఏరియల్ సర్వే ద్వారా పరిస్థితిని సమీక్షించిన సిఎం

## పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి

రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగింది

ఆస్తి నష్టం చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం

నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకుంటాం

సత్వర నివేదికలు సిద్ధం చేసి కేంద్రానికి పంపిస్తాం

పునరావాస కేంద్రంలో ప్రజలను పరామర్శించిన చంద్రబాబు

కొనసీమ,**అక్టోబర్, 29,(రిపబ్లిక్ న్యూస్):**
మొంథా తుపాను పెనువిపత్తని.. రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం రోడ్డుమార్గంలో వెళ్లి అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, తుపాను బాధితులను పరామర్శించారు. బాధితులకు నిత్యావసరాలు, పరిహారం అందించారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ..మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. గతంలో తుపానుల సమయంలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశాం.

మిగతా 2లో.



## విద్యుత్ పునరుద్ధరణ పనులు
# వేగవంతం

'మొంథా' తుపానుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష.. కీలక ఆదేశాలు



ప్రభావిత జిల్లాల కలెక్టర్ల నుంచి వివరాల సేకరణ

విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశం

పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి వసతి, ఆహారం కొనసాగించాలని సూచన

నదుల ఉద్ధృతిపై ప్రజలను అప్రమత్తం చేయాలన్న పవన్

వర్షాల తర్వాత పారిశుద్ధ్యం, తాగునీటిపై దృష్టి పెట్టాలని ఆదేశాలు

అమరావతి,**అక్టోబర్, 29,(రిపబ్లిక్ న్యూస్):**
మొంథా తుపాను ఏపీని వణికిస్తోంది. తుపాను తీరం దాటినప్పటికీ, దాని ప్రభావంతో పలు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, ప్రజలకు అండగా నిలవాలని కీలక ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 2లో.

## త్వరలోనే భారత్-అమెరికా
# వాణిజ్య ఒప్పందం

ఒప్పందంపై డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

నెలల తరబడి చర్చలకు తెరపడనున్న వైనం

ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించిన ట్రంప్



2లో.



2లో.

# పీపీపీ ఆపలేం

అది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం

చట్టవిరుద్ధమైతే తప్ప జోక్యం చేసుకోలేం

పిటిషనర్ అభ్యర్థనను తిరస్కరించిన ధర్మాసనం



## గత ప్రభుత్వంలో
# అశాస్త్రీయంగా జిల్లాల విభజన

రాజకీయ లబ్ధి కోసం జిల్లాల ఏర్పాటుపరిపాలనకు అనుగుణంగా మార్పులు,చేర్పులు

వివరాలు వెల్లడించిన మంత్రులు అనగాని, నారాయణ,నాదెండ్ల

అమరావతి,**అక్టోబర్, 29,(రిపబ్లిక్ న్యూస్):**
గత వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలని పునర్విభజించిదని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు. జగన్ హయాంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు జిల్లాలు పునర్విభజించిదని ఆరోపించారు.

మిగతా 2లో.

# వర్ష బీభత్సం

## తెలంగాణలో ఎనిమిది జిల్లాల్లో రెడ్ అలర్ట్



జనజీవనం అస్తవ్యస్తం

పత్తి, వరి పంటలకు తీవ్ర నష్టం

బోరుమంటున్న అన్నదాతలు

రాష్ట్రాన్ని వణికించిన 'మొంథా' తుపాన్

తెగిన చెరువులు, జలమయమైన రోడ్లు

నిలిచిన రైళ్లు-ప్రయాణికుల గగ్గోలు

నీట మునిగిన వరంగల్ రైల్వే స్టేషన్

పలు జిల్లాల్లో రెడ్ అలర్ట్, నేడు స్కూళ్లకు సెలవు

హైదరాబాద్,**అక్టోబర్, 29,(రిపబ్లిక్ న్యూస్):**
మొంథా తుపాన్ తెలుగు రాష్ట్రాలను వణికించింది. జనజీవనాన్ని స్తంభింపచేసింది. భారీ వర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లాయి. పంటలు నీట మునిగాయి. పత్తిరైతులు బోరుమన్నారు. వరి పంట నీటమునిగి నేలకొరిగింది. కాంటా కోసం కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం నీటిపాలైంది. రైతులు నీటిలో కొట్టుకుపోతున్న ధాన్యాన్ని కాపాడుకొనేందుకు శాయశక్తులా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. టార్పాలిన్ల కొరత స్పష్టంగా కనిపించింది.

మిగతా 2లో.

## మొంథా ను బలహీనపరిచిన
# 'విండ్ షీర్'..

## ఊపిరి పీల్చుకున్న కోస్తా

నరసాపురం వద్ద తీరం దాటిన మొంథా తుపాను

'విండ్ షీర్' కారణంగా తుపాను శక్తి కోల్పోయిందని వెల్లడి


అంచనాల కన్నా తక్కువ ప్రభావంతో ముగిసిన గండం

ఊపిరి పీల్చుకున్న తీర ప్రాంత ప్రజలు, అధికారులు

తుపాను కారణంగా నిలిచిపోయిన వాయు, రైలు రవాణా

అమరావతి,**అక్టోబర్, 29,(రిపబ్లిక్ న్యూస్):**
మూడు రోజులుగా తీర ప్రాంత ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసిన మొంథా తుపాను, చివరికి ప్రశాంతంగా తీరం దాటింది. నరసాపురం సమీపంలో అర్ధరాత్రి గం. 1:00 సమయంలో తీరాన్ని తాకినప్పటికీ, అంచనా వేసిన స్థాయిలో విధ్వంసం జరగకపోవడంతో ప్రజలు, అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు.

మిగతా 2లో.



## అజహరుద్దీన్‌కు
# మంత్రి పదవి

ఏఐసీసీ గ్రీన్ సిగల్

ఇప్పటికే ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటన

రాజ్‌భవన్‌లో శుక్రవారం ప్రమాణ స్వీకారం?



2లో.

## రఫేల్ యుద్ధ విమానంలో రాష్ట్రపతి విహారం

(మొదటి పేజి తరువాయి)

ప్రాధాన్యత సంతరించుకుంది. భారత వాయుసేన కు చెందిన యుద్ధ విమానంలో ఆమె ప్రయాణించడం ఇది రెండోసారి. ఈ సార్టీకి ముందు రాష్ట్రపతి ముర్ము గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పైలట్ యూనిఫాం, హెల్మెట్ ధరించి విమానం ఎక్కేందుకు సిద్ధమయ్యారు. విమానం టేకాఫ్ అయ్యే ముందు ఆమె అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏ.పి. సింగ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. త్రివిధ దళాల సర్వ సైన్యాధ్యక్షురాలిగా ఉన్న ద్రౌపది ముర్ము, గతంలో 2023 ఏప్రిల్ 8న అసోంలోని తేజ్‌పూర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో సుఖోయ్-30 ఎంకెఐ యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఈ ఘనత సాధించిన మూడో రాష్ట్రపతిగా, రెండో మహిళా రాష్ట్రపతిగా ఆమె నిలిచారు. ఇంతకుముందు మాజీ రాష్ట్రపతులు ఏపీజే అబ్దుల్ కలాం (2006), ప్రతిభా పాటిల్ (2009) కూడా సుఖోయ్-30 విమానాల్లో ప్రయాణించారు.

ఫ్రాన్స్‌కు చెందిన డసో ఏవియేషన్ సంస్థ తయారు చేసిన రఫేల్ యుద్ధ విమానాలను 2020 సెప్టెంబర్‌లో అంబాలా వైమానిక స్థావరంలో అధికారికంగా వాయుసేనలోకి ప్రవేశపెట్టారు. 2020 జులైలో ఫ్రాన్స్ నుంచి వచ్చిన తొలి ఐదు విమానాలను 17వ స్క్వాడ్రన్ 'గోల్డెన్ యారోస్'లో చేర్చారు. సుమారు 22 ఏళ్ల తర్వాత భారత వాయుసేనలోకి దిగుమతి చేసుకున్న తొలి యుద్ధ విమానం రఫేల్ కావడం విశేషం.

## విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం

(మొదటి పేజి తరువాయి)

తుపాను పరిస్థితులపై పవన్ తన కార్యాలయ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు. ముఖ్యంగా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి పేషీ అధికారులు మాట్లాడారు. ఈదురు గాలులు, కుండపోత వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనేక ప్రాంతాల్లో చెట్లు కూలిపోయి విద్యుత్ తీగలపై పడటం, స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్, విద్యుత్ పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. తుపాను బలహీనపడినా భారీ వర్షాలు కొనసాగుతున్నందున, ప్రజలను సురక్షిత ప్రాంతాల్లోనే ఉంచాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారిని ఈ రోజు కూడా అక్కడే ఉంచి, వారికి ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నా నదితో పాటు పలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని, ఆయా ప్రాంతాల్లో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని పవన్ సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే పారిశుధ్య కార్యక్రమాలపై దృష్టి సారించాలని, ప్రజలకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## అజహరుద్దీన్‌కు మంత్రి పదవి

హైదరాబాద్, **అక్టోబర్, 29,(రిపబ్లిక్ న్యూస్):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర మంత్రివర్గంలో మైనార్టీలకు ప్రాతినిధ్యం కల్పించాలనే నిర్ణయానికి ఏఐసీసీ గ్రీన్ సిగల్ ఇచ్చింది. హైదరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ నేత, ప్రముఖ క్రికెటర్ అజహరుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్టు వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆయన్ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షులు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. ఆ నివేదిక క్లియర్ అయినా, కాకపోయి నా ఆయన మంత్రి పదవి చేపట్టవచ్చు. కాకపోతే ఆరు నెలల్లో ఎమ్మెల్సీగానో, ఎమ్మెల్యేగానో ఎన్నికై ఉండాలి. లేకపోతే ఆయన మంత్రి పదవి కోల్పోతారు. ఈ పరిస్థితులు ఎలా ఉన్నా అజహరు ద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దీంతో ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీగా ఉన్న మైనార్టీల ఓట్లు గంపగుత్తగా రాబట్టేందుకు వీలుగా అజహరుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టాలనేది హస్తం పార్టీ వ్యూహంగా కనిపిస్తున్నది. మంత్రి వర్గ విస్తరణపై కొన్ని రోజులుగా ఏఐసీసీ కసరత్తు చేసింది. ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలిసింది. మరో రెండు మంత్రిపదవులు ఎప్పుడు భర్తీ చేస్తారనే విషయంలో స్పష్టత లేదు. అజహరుద్దీన్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయినా తాజాగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయన సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. ప్రస్తుత రాష్ట్ర మంత్రివర్గంలో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అందులో మొదటిసారి ముఖ్యమంత్రితోపాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో ఆ పార్టీ అధిష్టానం ముస్లిం మైనార్టీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కకపోతే త్వరలో ఖాళీ కానున్న ఎమ్మెల్సీ స్థానంలో ఒకటి ఆయనకు కేటాయిస్తున్నారని తెలిసింది. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగుతున్నట్టు తెలుస్తుంది.

## పీపీపీ ఆపలేం

### అది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం

**చట్టవిరుద్ధమైతే తప్ప జోక్యం చేసుకోలేం**

**పిటిషనర్ అభ్యర్థనను తిరస్కరించిన ధర్మాసనం**

అమరావతి,,**అక్టోబర్, 29,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలోని 10 మెడికల్ కాలేజీలు, వాటికి అనుబంధంగా ఉండే ఆసుపత్రులపై పీపీపీ విధానంలో థర్డ్ పార్టీకి హక్కులు కల్పించకుండా అడ్డుకోవాలన్న పిటిషనర్ అభ్యర్థనను హైకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ దశలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులూ జారీ చేయలేమని తేల్చిచెప్పింది. పబ్లిక్, ప్రైవేట్, పార్ట్‌నర్‌షిప్(పీపీపీ)తో మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులు నిర్మించాలనేది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని స్పష్టం చేసింది. ఒకవేళ ఆ నిర్ణయం పూర్తిగా చట్టవిరుద్ధమైతే తప్ప కోర్టులు జోక్యం చేసుకోలేవని పేర్కొంది. కాలేజీలు, ఆసుపత్రులను పీపీపీ విధానంలో చేపట్టాలని ఎందుకు నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది?. దీని వల్ల లాభనష్టాలు ఏంటి?. అన్ని అంశాలను లోతుగా పరిశీలించాల్సి ఉందని తెలిపింది. "పీపీపీ ప్రక్రియ ప్రస్తుతం టెండర్ల దశలోనే ఉంది. ప్రభుత్వం ఆహ్వానించిన వెంటనే డబ్బుల సంచులతో పెట్టబడిదారులు హడావుడిగా రారుకదా!" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తరువాత అన్ని అంశాలను పరిశీలిస్తామని పేర్కొంది. కౌంటర్ వేసేందుకు సమయం ఇస్తూ తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు ఇచ్చింది.

## త్వరలోనే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

### ఒప్పందంపై డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

భారత్, అమెరికా మధ్య చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై త్వరలోనే సంతకాలు జరగనున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం స్పష్టం చేశారు. తన ఆసియా పర్యటనలో చివరిగా దక్షిణ కొరియాలో ఉన్న ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ తాజా ప్రకటనతో ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఒప్పందం ఖరారవడం ఇక లాంఛనమేనని తెలుస్తోంది. కొన్ని నెలలుగా ఈ ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం, ఇరు దేశాల మధ్య టారిఫ్‌లకు సంబంధించిన వివాదాల కారణంగా ఈ చర్చలు ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో ట్రంప్ మాట్లాడుతూ.. "నేను భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకుంటున్నాను. ప్రధాని నరేంద్ర మోదీ అంటే నాకు ఎంతో గౌరవం, ప్రేమ ఉన్నాయి. మా మధ్య గొప్ప సంబంధం ఉంది" అని పేర్కొన్నారు.

భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించుకోవడానికి అంగీకరించడంతో, భారత వస్తువులపై విధిస్తున్న 50 శాతం టారిఫ్‌ను 16 శాతానికి తగ్గించడానికి అమెరికా ఒప్పుకున్నట్లు గతవారం వార్తలు వచ్చాయి. ట్రంప్, మోదీ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ తర్వాత ఈ పురోగతి సాధ్యమైనట్లు సమాచారం. ఈ ఒప్పందంలో భాగంగా జన్యుమార్పిడి చేయని అమెరికన్ మొక్కజొన్న, సోయామీల్ దిగుమతులను పెంచేందుకు భారత్ అంగీకరించే అవకాశం ఉంది.

## మొంథా ను బలహీనపరిచిన 'విండ్ షీర్'..

(మొదటి పేజి తరువాయి)

పెను ప్రమాదం తప్పిందని భావిస్తున్నా, తుపాను కారణంగా వాయు, రైలు రవాణా సేవలు స్తంభించాయి.

**ఎలా బలహీనపడింది?**

వాస్తవానికి సముద్రంలో తీవ్ర తుపానుగా ఉన్నప్పుడు ఇది 2023లో వచ్చిన మిచాంగ్ తుపానును తలపించింది. తీరం దాటే సమయంలో గంటకు 110 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే, తీరానికి 70-100 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పుడు 'విండ్ షీర్' (గాలుల కోత) ప్రభావానికి గురైంది. ఇది తుపాను కన్ను (సైక్లోన్ ఐ) భాగాన్ని దెబ్బతీయడంతో, గాలులు చెల్లాచెదురై తుపాను తన శక్తిని కోల్పోయింది. దీంతో తీరం దాటే సమయానికి గంటకు 70-80 కి.మీ. వేగంతో గాలులు వీచి, మోస్తరు వర్షాలకే పరిమితమైంది.

**తీరం చేరకముందు కోనసీమలో అలజడి**

తీరం దాటకముందు మొంథా తన ప్రభావాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాపై చూపించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు బలమైన ఈదురు గాలులకు అనేక కొబ్బరి చెట్లు, భారీ వృక్షాలు నేలకూలాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో పలు మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సముద్రపు అలలు మూడు మీటర్ల ఎత్తున ఎగసిపడి, దాదాపు 300 మీటర్ల వరకు ముందుకు చొచ్చుకురావడంతో తీర ప్రాంతం కోతకు గురైంది. అయితే, రాత్రి 8 గంటల తర్వాత వాతావరణం అనూహ్యంగా మారిపోయింది. ప్రచండ గాలులు నిలిచిపోయి, భారీ వర్షం తగ్గుముఖం పట్టింది. మొత్తంమీద, భారీ విధ్వంసం సృష్టిస్తుందని భావించిన మొంథా తుపాను, స్వల్ప ప్రభావంతో గట్టెక్కింది.

## గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా జిల్లాల విభజన

(మొదటి పేజి తరువాయి)

ఎన్నికల ప్రచారంలో పరిపాలన సౌలభ్యం ఉండేలా తాము చర్యలు తీసుకున్నామని చెప్పుకొచ్చారు. పరిపాలన సక్రమంగా జరిగేలా జిల్లాలు పునర్విభజనలో మార్పులు, చేర్పులు చేశామని స్పష్టం చేశారు. సోమవారం లేదా మంగళవారం మరోసారి సమావేశమై తుది నివేదిక సిద్ధం చేసి సీఎం చంద్రబాబుకి ఇస్తామని పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపైరాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ బుధవారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. సీఎం చంద్రబాబుతో మంగళవారం మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సీఎం చంద్రబాబు ఇచ్చిన సూచనలపై అధికారులతో మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై ఈ సమావేశంలో చర్చించామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. జిల్లాల విభజనతో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని నెరవేర్చే విధంగా ఇచ్చిన నివేదికపై సీఎం చంద్రబాబు కొన్ని మార్గదర్శకాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వాటితోపాటు కమిటీలో ఉన్న మంత్రులు ఇచ్చిన సూచనలను కూడా కూలంకుషంగా చర్చించామని పేర్కొన్నారు. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజక వర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని నిర్ణయించామని అన్నారు. మరోసారి ఈ విషయంపై సమావేశమై నివేదికను రూపొందించి సీఎంకు అందజేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

అమరావతి రైతులకు ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్లపై కొందరూ అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ ఫైర్ అయ్యారు. సోషల్ మీడియాలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. రైతులకు రిటర్నబుల్ ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్ల పక్రియ దాదాపు తుది దశకు చేరుకుందని వివరించారు. ల్యాండ్ పూలింగ్ కింద 30,635 మంది రైతులకు 34,911.23 ఎకరాలు కేటాయించాల్సి ఉందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకూ 2,727 మంది రైతులకు 3,188 ఎకరాల్లో ఎ÷-లాట్‌ల కేటాయింపు పూర్తయిందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఇంకా 991 మంది రైతులకు 719 ఎకరాలు మాత్రమే ప్లాట్‌లు కేటాయించాల్సి ఉందని తెలిపారు. రిటర్నబుల్ ఎ÷-లాట్‌లలో ఇంకా 2501 మందికి 8441 ఎ÷-లాట్‌లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని వివరించారు. వివిధ కారణాలతో రిజిస్ట్రేషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులతో మాట్లాడి పెండింగ్ రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే నాలుగు నెలల్లో ఎ÷-లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్‌లు మొత్తం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలతో 484 మంది రైతులకు 3.15 కోట్ల కౌలు చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. రైతులకు అవాస్తవాలు చెప్పి గందరగోళానికి గురి చేయొద్దని కోరారు మంత్రి నారాయణ. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే జిల్లాల పునర్వ్యవస్థీకరణ నివేదిక ఇస్తామని పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ఈ సమయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని అధ్యయనం చేసి నివేదిక ఇస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## తెలంగాణలో ఎనిమిది జిల్లాల్లో రెడ్ అలర్ట్

(మొదటి పేజి తరువాయి)

అన్నదాత ఆక్రందనలు గుండెల్ని పిండేశాయి. పలుచోట్ల భారీ వర్షాలతో రైల్వే ట్రాక్‌ల మీదినుంచి వరద నీళ్లు ప్రవహించడంతో పలు రైళ్లు రద్దయ్యాయి. మరికొన్ని ఆలస్యంగా నడిచాయి. వరంగల్ రైల్వే స్టేషన్ నీట మునిగింది. కొన్ని చోట్ల రహదారులు కొట్టుకుపోయాయి. వాతావరణ శాఖ తెలంగాణలో ఎనిమిది జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఆ అంచనాలను మించి రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి.

రాజధాని హైదరాబాద్‌లో రోడ్లు చెరువుల్ని తలపించాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వందల వాహనాలు ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకున్నాయి. రాయదుర్గంలో అరకిలోమీటరు దూరం దాటడానికి నాలుగు గంటలకు పైగా సమయం పట్టిందంటే ట్రాఫిక్ తీవ్రత తెలుస్తోంది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. వరుణుడి దెబ్బకు ప్రభుత్వం పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు గురువారం సెలవు ప్రకటించింది. పాలేరు రిజర్వాయర్ అన్ని గేట్లూ ఎత్తేశారు. నిమ్మవాగు వంతెనపై వరదలో డీసీఎం కొట్టుకుపోయింది. డ్రైవర్ గల్లంతయ్యాడు. నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం కొమ్మేపల్లిలో గిరిజన బాలుర గురుకుల పాఠశాల జలదిగ్బంధంలో చిక్కుకుంది. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ గేట్లు ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. మొంథా తుఫాను తీరం దాటింది. వెళ్తూ వెళ్తూ రాష్ట్రంలో భీభత్సాన్ని సృష్టించింది. భారీ వర్షాలతో ప్రజలు అనేక అవస్థలు పడ్డారు. రైతులు పంటలు నష్టపోయి బోరుమంటున్నారు. రోడ్లు కొట్టుకుపోయి ప్రజా రవాణాకు ఆటంకం ఏర్పడింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం రాష్ట్రంలో 8 జిల్లాల్లో రెడ్ అలెర్ట్ ప్రకటించింది. కానీ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి.

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బుధవారం తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకూ ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఖమ్మం నగరంలోని రాపర్తినగర్ ప్రాంతంలో వర్షపు నీరు రోడ్డుపై చేరింది. రఘునాథపాలెం మండలం పాపటపల్లి నుండి వీఆర్ బంజార మార్గంలోని బుగ్గవాగు వరద నీరు ప్రవహిస్తుండటంలో వాహనాల రాకపోకలు నిలిపివేశారు. చింతకాని మండలం నాగులవంచ %-% పాతర్లపాడు మార్గంలో వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిపివేశారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యాసంస్థలకు గురువారం సెలవు ప్రకటించారు.

కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ అన్ని గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వైరా రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 18.3 అడుగులు కాగా.. 19.5 అడుగులకు చేరింది. ఖమ్మం వద్ద మున్నేరు వాగు 22 అడుగులకు చేరింది. ఏన్కూరు నుంచి పల్లిపాడు వైపు వెళ్లేందుకు ఓ డీసీఎం వ్యాన్ వంతెనపై వస్తుండగా వరద ఉధృతికి వాగులోకి కొట్టుకుపోయింది. డ్రైవర్ గల్లంతయ్యాడు. డ్రైవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మోతే నగర్, బొక్కల గడ్డ, ప్రాంతాల్లోని వరద బాధితులను పునరావాస కేంద్రాలకు ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సురక్షితంగా తరలించారు.

**వరంగల్, హన్మకొండ, జనగామకు రెడ్ అలర్ట్**

'మొంథా' తుపాను ఉమ్మడి వరంగల్ జిల్లాపై తీవ్ర ప్రభావం చూపింది. రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాతావరణ శాఖ మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో రెడ్ అలెర్ట్ ప్రకటించింది. జనగామ, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్ జంక్షన్‌లో పట్టాలపైకి వరద నీరు చేరడంతో గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను ఉదయం నిలిపివేశారు. మమబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో కృష్ణా ఎక్స్‌ప్రెస్, తాడ్లపూసపల్లిలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోయాయి.

## పెనువిపత్తును మిగిల్చిన మొంథా

(మొదటి పేజి తరువాయి)

ఆస్తి నష్టం కూడా చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం. పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదైంది. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం. కౌలు రైతులకు పరిహారం అందిస్తాం. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాం అని సీఎం తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏపీలో పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా చేతికి అందివచ్చిన పంట పాడైపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మొంథా తుఫాను వల్ల జరిగిన ప్రాథమిక నష్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే రెండు రోజుల్లో అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో శరవేగంగా అధికారులు పంట నష్టంపై వివరాలు తెలుసుకుంటున్నారు. అయితే, ప్రాథమిక అంచనాలు వచ్చాక కేంద్ర
ప్రభుత్వానికి నివేదించనుంది ఏపీ ప్రభుత్వం. 249



మండలాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాను ప్రభావం ఉందని అధికారులు గుర్తించారు. మొంథా తుఫానుతో ఏపీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని అధికారులు తెలిపారు. మొంథా తుఫానుతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. జిల్లాలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు.

తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం ప్రోటోకాల్‌ను పక్కనపెట్టారు. సీఎం కాన్వాయ్ వెహికల్‌లో కాకుండా ఇన్నోవా కారులోనే బాధితుల వద్దకు వెళ్లారు. సాధారణ వాహనంలోనే బాధితుల దగ్గరకు వెళ్లారు. అల్లవరం మండలంలోని ఓడరేవుల సమీపంలో ఉన్న పునరావాస శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. పునరావాస బాధితులకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. దాదాపు అరగంట సేపు పునరావాస శిబిరంలోనే గడిపారు. పునరావాస శిబిరంలో వసతుల కల్పనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అరగట్ల పాలెం, బెండమూరు లంక గ్రామాల్లో నీట మునిగిన పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులను కలిసి మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, గుర్రపు డెక్క సమస్య ఉందని, వాటిని క్లియర్ చేయాలని రైతులు ముఖ్యమంత్రిని కోరారు. రైతులు చెప్పిన విధంగా డ్రైన్లను క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# మార్కెట్ లో గోనె సంచుల దుకాణంలో అగ్ని ప్రమాదం



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 29,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ లోని గోనె సంచుల దుకాణంలో బుధవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందిన వెంటనే తెలుగుదేశం నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్, మార్కెట్ యర్డు చైర్మన్ మల్లయ్య సంఘటనా స్థలానికి చేరుకుని, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి మంటలను అదుపులోకి తెచ్చారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి కూడా సంఘటనా స్థలానికి చేరుకుని తగిన చర్యలు చేపట్టారు.

# సిసిఐలో మాత్రమే ప్రత్తి విక్రయించండి

## -ఏఓ శివశంకర్



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 29,(రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి ఎర్రకోట రైతు సేవ కేంద్ర పరిధిలోని మొక్కజొన్న పంట పరిశీలించడమైనది మరియు ఇందు వెంట ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ మహమ్మద్ ఖాద్రి , గోనెగండ్ల వ్యవసాయ అధికారి హేమలత పాల్గొన్నారు పత్తి పంటను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికే మాత్రమే విక్రయించాలని. ప్రైవేట్ ట్రేడర్స్ దగ్గర విక్రయిస్తే చాలా తక్కువ ధర వస్తుందని రైతులకు తెలియజేయడం జరిగింది. రైతులందరూ కూడా తమ తమ రైతు సేవా కేంద్రాలకు వెళ్లి సీఎం ఆప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకుని మరియు టపాస్ కిసాన్ యాప్ లో కూడా రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఎమ్మిగనూరు లో ఉన్నటువంటి నాలుగు జిన్నింగ్ కాటన్ మిల్లులు అనగా 1.మహాలక్ష్మి కాటన్ జిన్నింగ్ మిల్లు, 2.శ్రీ శివ జిన్నింగ్ మిల్లు 3.మురహరి జిన్నింగ్ మిల్లు 4.మాధవ్, జిన్నింగ్ మిల్. పైన తెలిపిన న ఏదైనా ఒకటి సెలెక్ట్ చేసుకుని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి దాదాపుగా రూ .8100/- ప్రత్తి కి మద్దతు ధర ప్రకటించారు, కావున ప్రైవేట్ దళారీల దగ్గరకి వెళ్లి పత్తిని విక్రయించుకోవద్దని తమ తమ రైతు సేవా కేంద్రం దగ్గరికి వెళ్లి రైతులందరూ పత్తి పంట వేసిన రైతులందరూ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే మద్దతు ధర ఇవ్వడం జరుగుతుంది.తెలిపారు.

# జాతీయ పోలీసు జూడో క్లస్టర్ పోటీల్లో మెరిసిన ఆర్ఎస్సై కల్పన

## ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ అభినందనలు





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 29)** కర్నూలు జిల్లా పోలీసు శాఖకు చెందిన ఆర్ఎస్సై పి. కల్పన జమ్మూ %d% కాశ్మీర్ రాష్ట్రంలో జరిగిన 10వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ గేమ్స్లో రాణించారు.2025 అక్టోబర్ 8 నుండి 16 వరకు జరిగిన ఈ జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరుపున పాల్గొన్న కల్పన,పెన్కాక్ సిలాట్ విభాగంలో వెండి పతకం,కరాటే విభాగంలో కాంస్య పతకంసాధించి రాష్ట్రానికి గర్వకారణమయ్యారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని, బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆర్ఎస్సై కల్పనను అభినందించారు.ఎస్పీ మాట్లాడుతూ కల్పన సాధించిన ఈ విజయంతో కర్నూలు పోలీసు శాఖ గర్వించదగిన గుర్తింపు సాధించింది. భవిష్యత్తులో మరిన్ని పతకాలు గెలుచుకోవాలని ఆశిస్తున్నాను" అని అన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా పలు గ్రామాల్లో పర్యటించిఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**పాణ్యం,ప్రతినిధి,29,అక్టోబర్, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మండలంలోని తొగర్చేడు గ్రామం లో వర్షాల కారణంగా కుందూనది వాగు వరద ప్రభావం ఉండటం తో గ్రామం లో పర్యటించి పాణ్యం మండల కేంద్రంలోని బీసీ కాలని,ఎస్సీ కాలనీలో 60 గృహాలు వద్ద ప్రభావానికి గురైనందున 35 కుటుంబాలు,దాదాపు 150 మంది ప్రజలకు పునరావాస కేంద్రంగా స్థానిక ఎంపీపీ పాఠశాలలో నివసిస్తున్న వారిని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పరామర్శించారు ప్రజలకు ఏఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,అనంతరంమొంథా తుఫాను తీవ్రతపై పాణ్యం మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దర్,ఎంపిడిఓ మరియు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి వర్షాల కారణంగా పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసి తదనుగుణంగా సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.మండలం లోని అన్ని గ్రామాలలో కురిసిన వర్షపాతంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో కూటమి నేతలు, కార్యకర్తలు అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు

# నగరాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదాం

## -మంత్రి టీజీ భరత్ -కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖం

### ఏ, బి, సి క్యాంపుల్లో స్థాపనపై సిఎంతో చర్చ -రూ.12.62 కోట్లతో 62 అభివృద్ధి పనుల సమీక్ష

### మెడికల్ కాలేజీ షాపులపై కోర్టు తీర్పు అమలు ప్రారంభం - స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు వేగం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 29)**
కర్నూలు నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తూ అగ్రగామిగా నిలుపుతామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.
సమావేశంలో నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్తో పాటు అన్ని విభాగాల అధికారులు, అమినిటీస్ కార్యదర్శులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. ముందుగా నగరంలో రూ. 12.62 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న 62 అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కర్నూలుపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రగతిలో ముఖ్య స్థానాన్ని ఇవ్వడం లక్ష్యమని తెలిపారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. ఈ బెంచ్ను నగర శివార్లలో కాకుండా ఏ, బి, సి క్యాంపుల్లో ఏర్పాటు చేసే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో విదేశీ పర్యటన సందర్భంగా చర్చించినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి సైతం దీనిపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. అదేవిధంగా స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేసేందుకు చర్యలు చేపడతామని మంత్రి చెప్పారు. బుధవారపేట మెడికల్ కాలేజీ మలుపు వద్ద ఉన్న షాపుల తొలగింపుపై కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు చర్యలు ప్రారంభించామని తెలిపారు.
తరువాత రహదారుల విస్తరణ, పారిశుద్ధ్యం, టిడ్కో గృహాలు, గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతి తదితర అంశాలపై సమీక్ష జరిగింది.
ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఇన్చార్జ్ ఎస్ఇ శేషసాయి, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, వాజిద్, పారిశుద్ధ్య అధికారి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం సీఎం సహాయ నిధి ఆశాకిరణం

## -ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 29)**
ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం (సీఎంఆర్ఎఫ్) పేద ప్రజలకు నిజమైన ఆశాకిరణమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.ఆలూరు మండలం హాలేబీడు గ్రామానికి చెందిన గొల్ల నాగన్న అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం వైద్య ఖర్చుల భారం తగ్గించుకునేందుకు సీఎంఆర్ఎఫ్ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు సిఫార్సుతో ప్రభుత్వం రూ.50,431 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది.ఈ చెక్కును ఎంపీ బస్తిపాటి నాగరాజు తన కార్యాలయంలో లబ్ధిదారుడు నాగన్నకు స్వయంగా అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లభించిన ఆర్థిక సహాయానికి ఎంపీకి లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు పెద్ద ఆర్థిక తోడ్పాటుగా నిలుస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి," అని తెలిపారు.

# ఎంపీ బస్తిపాటి నాగరాజుతో బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన సమావేశం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 29)**
జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టల్స్ అభివృద్ధి చర్యలపై కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి ప్రసూన సమావేశమయ్యారు.కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని ఎంపీ నివాసంలో జరిగిన ఈ భేటీలో, జిల్లాలోని పలు బీసీ హాస్టల్స్ భవనాల మరమ్మత్తులు, మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం ఎంపీ నిధుల నుంచి సహాయం కోరారు.దీనికి స్పందించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ, బీసీ సంక్షేమ హాస్టల్స్ అభివృద్ధి కోసం ఇప్పటికే తన ఎంపీ నిధుల ద్వారా రూ. 1 కోటి కేటాయించి పలు హాస్టల్స్లో భవనాల మరమ్మత్తులు, నూతన టాయిలెట్లు, షెడ్లు నిర్మించడం జరిగిందన్నారు.జిల్లాలోని అన్ని బీసీ వసతి గృహాలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.

# ఆత్మసాక్షితో విధులు నిర్వహించాలి అవినీతికి తావులేదు

## జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 29)**
ప్రభుత్వ ఉద్యోగులు ఆత్మసాక్షితో, ప్రజల పట్ల నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ సూచించారు. అత్యాశకు పోయి అవినీతికి పాల్పడడం ఉద్యోగ ధర్మానికి విరుద్ధమని ఆమె హెచ్చరించారు.బుధవారం ఉదయం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "విజిలెన్స్ అవేర్నెస్ వీక్%-%2025" అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.డిఆర్ఓ మాట్లాడుతూ అక్టోబర్ 31న స్వర్గీయ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి నిరోధక అవగాహన వారోత్సవాలు అక్టోబర్ 29 నుండి నవంబర్ 2 వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు.
"ఎంతో కష్టపడి సాధించిన ప్రభుత్వ ఉద్యోగాన్ని ప్రజల సేవకు వినియోగించాలి. ప్రజలు కట్టే పన్నులతో మన జీతాలు వస్తున్నాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజలకు సేవ చేయడం మన ధర్మం. పనుల కోసం పైకం ఆశించడం అవినీతి కిందికే వస్తుంది," అని ఆమె స్పష్టం చేశారు.అధికారులు సరిగా పనిచేయని సందర్భాల్లో ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.
"ఉద్యోగులు సి సి ఏ నియమావళి ప్రకారం నిబద్ధతతో సేవ చేయాలి. ఫేక్ కాల్స్, 'డిజిటల్ అరెస్ట్' పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. నిజాయితీతో పని చేయాలి," అని సూచించారు.
ఉద్యోగి తన వద్ద ?1000 కంటే ఎక్కువ నగదు ఉంచుకోవదారని, ఆరోగ్యమే మహాసంపద అని గుర్తుంచుకొని సంతోషంగా విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

**"లంచం ఇవ్వడం తీసుకోవడం రెండూ నేరమే"**
**- డీఎస్పీ సోమన్న**

ఈ కార్యక్రమంలో అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ సోమన్న మాట్లాడుతూ అవినీతి నిరోధక అవగాహన కార్యక్రమం 2000 సంవత్సరం నుండి కొనసాగుతున్నదని తెలిపారు.
"లంచం ఇవ్వడం, తీసుకోవడం రెండూ నేరాలే. దోషం రుజువైతే ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుంది," అని హెచ్చరించారు.
"ఉద్యోగి వద్ద వెయ్యి రూపాయలకంటే ఎక్కువ నగదు ఉన్నట్లయితే అది అవినీతి సొమ్ముగా పరిగణించబడుతుంది," అని స్పష్టం చేశారు. అవినీతి నిరోధక శాఖ ట్రాప్, హౌస్ సర్చ్, అధిక ఆదాయం, నిధుల దుర్వినియోగం, సర్ప్రైజ్ చెక్ వంటి ఐదు రకాల కేసులు నమోదు చేస్తుందని వివరించారు.
"అవినీతి చివరికి అవమానం, మనశ్శాంతి కోల్పోవడం, కుటుంబ వ్యవస్థ పతనం వంటి అనర్థాలకు దారి తీస్తుంది," అని ఆయన చెప్పారు. ఇతర అధికారులు
ఈ సందర్భంగా డి.సి.హెచ్.ఎస్ జఫరుల్లా మాట్లాడుతూ "అవినీతికి దూరంగా ఉండాలని ఇచ్చిన సందేశం అందరినీ ఆకట్టుకుంది," అన్నారు.
కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివరాముడు, ఇతర ఉద్యోగులు తమ అనుభవాలను పంచుకున్నారు.
అవినీతి నిరోధక శాఖ ఇన్స్పెక్టర్లు కృష్ణ, రాజా ప్రభాకర్ ఉద్యోగులు పాటించవలసిన నియమాలు, సూచనలు వివరించారు.
ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, వివిధ విభాగాల ఉద్యోగులు హాజరయ్యారు.



# త్వరలో వందల పడకల ఆసుపత్రిగా మారుస్తాం

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్**

**వైద్యులు సమయపాలన పాటించకపోతే చర్యలు ఎమ్మెల్యే**

**సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్ తప్పదు దగ్గుపాటి**



**అనంతపురం వైద్యం, అక్టోబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. బుధవారం ఉదయం ఆయన ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి స్లిప్పులు ఇచ్చే గదుల దగ్గర నుంచి ప్రతి ఓపీని, వార్డులను, ఫార్మసీను పరిశీలించారు. రోగులతో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. చాలా విభాగాల్లో 9.30 గంటలయినా వైద్యులు రాకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎందుకు ఇంత సమయమైనా వైద్యులు రావడం లేదనీ ఎంతవరకు ఓపి నడుస్తుందన్న అంశాలపై సూపర్డెంట్ తో మాట్లాడారు. మరోసారి వైద్యులు ఇలా సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. అందులో భాగంగా ఆసుపత్రిలో ఎంత మంది ఇన్ పేషెంట్లు, ఔట్ పేషెంట్లు ఎంత వరకు వస్తున్నారన్నది తెలుసు కున్నారు. అక్కడున్న సౌకర్యాలపై కూడా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు సంతృప్తికరంగా ఉన్నప్పటికీ గత 20 ఏళ్ల నుంచి ప్రభుత్వాసుపత్రి 560 పడకలగా మాత్రమే ఉండటం వలన ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ప్రతిరోజు ఇన్ పేషెంట్లు 2000 నుంచి 2500 మంది వరకు ఉన్నారని, ఔట్ పేషెంట్లు 1200 వందల మంది వరకు వస్తు న్నారన్నారు. ప్రస్తుతం ఆసుపత్రికి వచ్చే బడ్జెట్, వైద్యులు, సిబ్బంది, సౌకర్యాలు చాలడంలేదన్నారు. ఇదే అంశాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో కూడా చర్చించామని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. త్వరలోనే 12 వందల పడకల ఆసుపత్రిగా మారుస్తామని స్పష్టం చేశారు. సిబ్బంది ఎక్కడైనా రోగుల వద్ద నుంచి డబ్బులు తీసుకున్నా విధుల్లో నిర్లక్ష్యం వహించినా వైద్యులు సమయపాలన పాటించకపోయినా గట్టి చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఆర్ఎంఓ హేమలత, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోనంకి గంగారం, రత్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించలేని కౌన్సిల్ సమావేశాలు వృధా

**ఏ ఒక్క సమస్య పరిష్కరించకపోవడం విచారకరం -నగర కౌన్సిల్ సమావేశంలో సిపిఎం నాయకుల ఆందోళన**

**తీవ్ర తోపులాట నడుమ బయటికి లాకెళ్లిన పోలీసులు -సిపిఎం నగర కార్యదర్శి. వి రామిరెడ్డి**







**అనంతపురం కార్పొరేషన్, అక్టోబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా కౌన్సిల్ సమావేశాలు నామమాత్రంగా నిర్వహిస్తే ప్రయోజనం లేదని సిపిఎం నగర కార్యదర్శి వి. రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఆ సంస్థ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమస్యను పరిష్కరించాలని కౌన్సిల్ సమావేశంలో నాయకులు ఆందోళన చేయకూడదంటూ నగరపాలక సంస్థ అధికారులు వాదించారు. నగర కమిషనర్ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందారంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు సిపిఎం నాయకులు, కార్యకర్తలకు వాగ్వివాదం తోపులాటలు నడుమ సమావేశం నుంచి బయటికి ఈడ్చుకుంటూ లాగి పడేశారు. మహిళ కార్యకర్తలను చూడకుండా తోసి వేశారు. తోపులాటలో నాయకులు కార్యకర్తలకు గాయాలయ్యాయి.


**తపోవనం మంచి నీలిమ సర్కిల్ కు వెళ్లే దారిలో రిషిత పబ్లిక్ స్కూల్ వద్ద బ్రిడ్జి నిర్మించండి**

ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి వి. రామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిందన్నారు. నగరంలో ఎక్కడ చూసినా గుంతల రోడ్లు దర్శనమిస్తున్నాయని, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని కొందరు ప్రాణాలు కోల్పోతు న్నారని మరికొందరు క్షతగాత్రులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు కురిస్తే నగరంలో లోతట్టు ప్రాంతాల కాలనీ ప్రజలు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని జీవించే దుస్థితి నెలకొందన్నారు. ఇదివరకే భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో నగరంలో అనేక ప్రమాదాలు చవిచూసినా అధికార యంత్రాంగం వాటిని నివారించడంలో వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ప్రమాదాలు సంబంధించి ప్రాణాల కోల్పోయినప్పుడు హడావిడి చేస్తూ కాలయాపన చేయడం ప్రభుత్వాలకు పాలకులకు పరిపాటిగా మారిందని ఇది చాలా దుర్మార్గమైన చర్యన్నారు. ప్రకృతి వలయాలు సంభవించినప్పుడు సమావేశాలు ఊదరగొట్టే సందేశాలు ఇవ్వడం కంటే ముందస్తుగానే నివారణ చర్యలు తీసుకుంటే ప్రజల ప్రాణాలు కాపాడిన వారవుతారని తెలిపారు. తపోవనం నుంచి నీలిమ సర్కిల్ వరకు వెళ్లే దారిలో రిషిత పబ్లిక్ స్కూల్ వద్ద బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు హామీలతోనే సరిపెడుతున్నాయని మండిపడ్డారు. నడిమి వంక పరివాహక ప్రాంతాల్లో ప్రజల ఇళ్లల్లోకి వర్షపు నీరు మురుగునీరు చేరి తీవ్ర అనారోగ్యాల పాలవుతూ ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. నడిమి వంకలో ప్రొటెక్షన్ వాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. నగరంలో డంపింగ్ యార్డ్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. పాలకులు గత ప్రభుత్వ వైఫల్యాలను చెప్పుకోవడానికే సరిపోతుంది తప్ప వారి పాలనలో ఇప్పుడు ఏమి చేయలేదన్నారు. రోడ్లు గుంతలు పడి నగర ప్రజలను ఆందోళన కలిగిస్తున్నాయని గుంతల రోడ్ల నుంచి ప్రజలను కాపాడాలన్నారు. రిషిత పబ్లిక్ స్కూల్ వద్ద బ్రిడ్జి నిర్మించాలన్నారు . శ్రీశ్రీ నగర్ కు ఇంటి గుత్తలు మంజూరు చేయాలన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద అర్బన్ ఎమ్మెల్యేను సిపిఎం నాయకులు కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వ వైఫల్యాలతో ఈ దుస్థితి నెలకొందని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కౌన్సిల్ సమావేశాల్లో ఈ సమస్యలపై అనేకమార్లు విన్నవించిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. సమస్యలు పరిష్కరించనప్పుడు ఇలాంటి కౌన్సిల్ సమావేశాలు ఎన్ని నిర్వహించినా వృధా అవుతాయన్నారు. కౌన్సిల్ సమావేశానికి ఎంతో విలువ ఉందని సమావేశంలో వచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే డంపింగ్ యార్డ్ ను తరలి స్తున్నామని, నడిమి వంక ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు కూడా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని తెలిపారు. మిగతా సమస్యలు కూడా పరిష్కరించేందుకు తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, ముర్తుజా, మసూద్, వలి, ఇర్ఫాన్, నగర కమిటీ సభ్యులు ఓబులేసు, వెంకటేష్, రాజు, గఫూర్, రామాంజి నమ్మ, శంకర్, కుమార్, ఇబ్రాయిల్, ఇస్మాయిల్, ఆది, అజాం, హాజీవలి, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఈపంటపై సామాజిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సామాజిక తనిఖీ పక్కాగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అనంతపురం వ్యవసాయం, అక్టోబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సూపర్ చెక్ (సామాజిక తనిఖీ) కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం అనంతపురం రూరల్ మండలంలోని తాటిచెర్ల గ్రామం పరిధిలో ఈ క్రాప్ బుకింగ్ సూపర్ చెక్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా అనంతపురం రూరల్ మండలంలోని తాటిచెర్ల గ్రామం పరిధిలో పి.రామగోపాల్ ఎస్/ఓ నారాయణకు చెందిన సర్వే నంబర్ 308/3ఏలోని 2.74 ఎకరాల పొలంలో దానిమ్మ పంట సాగు చేయగా, ఈ క్రాప్ బుకింగ్ లో జిల్లా కలెక్టర్ సామాజిక తనిఖీ నిర్వహించారు. అనంతరం పి.సుదర్శనాచారి ఎస్/ఓ గురుప్రసాద్ కు చెందిన సర్వే నంబర్ 320/1బిలోని 1.07 ఎకరాల పొలంలో నిమ్మ పంట సాగు చేయగా, ఈ క్రాప్ బుకింగ్ లో జిల్లా కలెక్టర్ సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే నంబర్లు, పంటల సాగు, విస్తీర్ణం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ లో సామాజిక తనిఖీ పక్కాగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సామాజిక తనిఖీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ అల్తాఫ్ అలీ ఖాన్, తహసిల్దార్ మోహన్ కుమార్, ఏవో వెంకటకుమార్, ఉద్యాన అధికారి రత్న కుమార్, విహెచ్ఏ గంపరాజు, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మోక్షిత విష్ణుప్రియా రెడ్డి వివాహానికి అధినేత

**జగన్ ను ఆహ్వానించిన తోపుదుర్తి కుటుంబ సభ్యులు**



**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం వైయస్సార్ సిపి మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వారి అన్న రాజశేఖర్ రెడ్డి కూతురు మోక్షిత విష్ణుప్రియా రెడ్డి వివాహానికి వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించాలని తమ అధినేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని కోరారు. బుధవారం తాడేపల్లిలో క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాప్తాడు మాజి శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి దంపతులు, తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి (చందు) దంపతులు కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. వచ్చేనెల 23 న మోక్షిత విష్ణుప్రియా రెడ్డి వివాహానికి రావాలని ప్రత్యేకంగా కోరారు.

# పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, అధికారులు



**శ్రీ సత్యసాయి పుట్టపర్తి, అక్టోబరు 29,(రిపబ్లిక్ న్యూస్):** నవంబర్లో జరిగే భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని... పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు కొరకు అనువైన ప్రదేశాలు ఎంపిక చేయడానికి బుధవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. ఇందులో భాగంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్, ఆనంద విల్లాస్ వద్ద, టీ జంక్షన్, శిల్పారామం, చిత్రావతి బ్రిడ్జి మార్కెట్, కర్ణాట నాగేపల్లి, బైపాస్ ఫోర్ వే తదితర ప్రదేశాలలో సుడిగాలి పర్యటన చేసి పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటుకు సాధ్యసాధ్యాలను పరిశీలించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పార్కింగ్ ప్రదేశాలను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. పార్కింగ్ ప్రదేశాల లెవెలింగ్, అక్కడి నుంచి వెళ్లడానికి అనువైన విధంగా రహదారులు ఉండాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవోలు సువర్ణ, వివిఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, పిఆర్ ఎస్ఈ మురళి, డిఆర్డిఏ పిడి నరసయ్య, ఏపీఎస్ఆర్టిసి అధికారి ఇనాయతుల్లా, పబ్లిక్ హెల్త్ ఈఈ నరసింహ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ గోవిందనాయక్, డీఎంహెచ్ఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**



**అనంతపురం రామ్ నగర్, అక్టోబర్ 29,(రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో వివిధ రకాల ప్రజా సమస్యలపై ప్రజలు, నాయకుల నుంచి వినతి పత్రాలను మంత్రి పయ్యావుల కేశవ్ స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని, రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపిఎస్**

**అమర వీరుల స్ఫూర్తితో అలరించిన పోలీసు బ్యాండ్ షో**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 29)** కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయం కొండారెడ్డి బురుజు సమీపంలో బుధవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సంగీత కార్యక్రమం (బ్యాండ్ షో) నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అమరవీరుల త్యాగాలు, వారి సేవలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశ్యంతో పోలీసులు దేశభక్తి గీతాలు, గేయాలు ఆలపిస్తూ సంగీత ప్రదర్శన చేశారు. ఆ గీతాల ద్వారా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బందిపై ప్రజల్లో గౌరవభావం పెంచే ప్రయత్నం చేశారు.


కర్తవ్యమే తమ ధర్మమని భావించి ప్రాణాలను పణంగా పెట్టిన అమరుల స్ఫూర్తి ప్రతి ఒక్కరిని ఉత్తేజపరుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. జావేద్, ఆర్.ఎస్.ఐలు హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి, సురేష్ రెడ్డి, ఎ.ఆర్. పోలీసు సిబ్బంది, సంగీత గాయకుడు హోంగార్డు శ్యామూల్ పాల్గొన్నారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు

రిపబ్లిక్ — గురువారం 30 అక్టోబర్ 2025

# ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వెంటనే స్పందించిన అధికార యంత్రాంగం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో %చీఎ%-65 రహదారిపై మద్రాస్ ఫిల్టర్ కేఫ్ సమీపంలో ఒక మహావృక్షం అకస్మాత్తుగా రోడ్డుపైన కూలిపోయింది. ఈ ఘటనపై వెంటనే స్పందించిన నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై.వి.ఎల్.నాయుడు, ఆర్డీఓ, కీసర టోల్ ప్లాజా సిబ్బంది, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ విభాగం అధికారులు కలిసి సమన్వయం తో చర్యలు తీసుకున్నారు.
రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం సూచనల మేరకు వెంటనే రహదారి శుభ్రపరిచే పనులు చేపట్టి, కొద్ది సేపటికే ట్రాఫిక్‌ను సాఫీగా కొనసాగిం చారు. ప్రస్తుతం రహదారిపై ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాలు నిరాటంకం గా సాగుతున్నాయి.





# తుఫాను అనంతర పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలి





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ మొంథా తుఫాను ప్రభావంతో సెంట్రల్ నియోజక వర్గంలో వర్షాలు కురుస్తుండగా, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పర్యటించారు. డ్రైనేజీ వ్యవస్థ లో ఏర్పడిన అడ్డంకులు, చెట్లు విరిగి విద్యుత్ లైన్లపై పడటం, రోడ్ల దెబ్బతినడం వంటి సమస్య లను స్వయంగా పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారు లకు తక్షణ చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించే దుకు విద్యుత్, పబ్లిక్ హెల్త్, మరియు మున్సిపల్ శాఖలతో సమన్వయం చేయాలని సూచించారు. బొండా ఉమా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల రాష్ట్రంలో ఎటువంటి ప్రాణనష్టం లేకుండా తుఫాను ప్రభావాన్ని తగ్గించగలిగిందని తెలిపారు. గత మూడు రోజులుగా మంత్రులు, %ఖీం, మీూం%, కలెక్టర్లు, %శ్రా%లు, మరియు అధికార యంత్రాంగం ప్రజల రక్షణ కోసం కృషి చేస్తున్నారని ఆయన అభినందించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సహాయక శిబిరాలు, ఆహారం, త్రాగునీరు, వైద్య సేవలు సమర్థవంతంగా అందించబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించి పునరుద్ధరణ పనుల్లో భాగస్వామ్యం కావాలని, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "ప్రజల ధైర్యంగా ఉండాలి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల తోనే ఉంటుంది," అని బొండా ఉమా భరోసా ఇచ్చారు.

# మొంథా తుఫాను ప్రభావం తీవ్రం

## - నందిగామ పట్టణం వరద ముంపు! అధికారులు అలర్ట్


**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**
మొంథా తుఫాను ప్రభావంతో నందిగామ పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల వాగులు పొంగిపొర్లి, కాలనీలు, రహదారులుమునిగిపోయాయి.
నందిగామ 15వ వార్డులో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మనబోతుల శ్రీరామ, వార్డు అధ్యక్షుడు మనబోతుల శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది మరియు వీఆర్ఓ వెంకటేశ్వర్లు పరిశీలించారు.
పాత బస్టాండ్ నుండి మార్కెట్ యార్డ్ వరకు హైవే రోడ్డుపై వరద ప్రవాహం కొనసాగుతోంది. రామన్నపేట రోడ్డులోని రమణ కాలనీ వద్ద వాగు ఉప్పొంగడం తో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఎన్‌హెచ్-65 (%చీఎ%-65) వద్ద మద్రాస్ ఫిల్టర్ కేఫ్ సమీపంలో



మహావృక్షం రోడ్డుపై కూలడంతో ట్రాఫిక్ స్తంభించింది. వెంటనే స్పందించిన నందిగామ సీఐ వై.వి.ఎల్.నాయుడు, ఆర్డీవో, రెవెన్యూ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది, కీసర టోల్ ప్లాజా బృందం సహకారంతో వెంటనే చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ప్రస్తుతం ట్రాఫిక్ సాఫీగా కొనసాగుతోంది.
దేవినేని వెంకటరమణ కాలనీలో నీటి మట్టం అధికంగా ఉండటం తో ప్రజలు బయటకు రావడానికి వీలులేకపోతుంది. పునరావాస కేంద్రాల్లో మున్సిపల్ కమిషనర్ జి.లోవరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణచేస్తున్నారు.
తుఫాను ప్రభావిత ప్రాంతాలను ఆర్డీవో బాలకృష్ణ, ఎంఆర్వో సురేష్ బాబు, కమిషనర్ లోవరాజు సమీక్షిస్తున్నారు. అవసరమైన వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. హెచ్చరికగా, ప్రజలు అత్యవసర మైతే తప్ప బయటకు రావొద్దని నందిగామ పోలీసులు మరియు అధికారులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం సూచనల మేరకు సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి.

# నందిగామలో మక్కా మసీదు పరిసర ఇళ్లు నీట మునిగే ప్రమాదం

## - చెరువు నీరు ఇళ్లలోకి చేరింది, ప్రజలు ఆందోళనలో




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా రెండో వార్డులో ఉన్న చెరువు ప్రాంతం ప్రస్తుతం నీటమునిగే పరిస్థితిలో ఉంది. ఈ చెరువులో ఉన్న మక్కా మసీదుతో పాటు దాని పక్కన ఉన్న అనేక ఇళ్లలో కి చెరువు నీరు ప్రవేశిస్తోంది. స్థానిక నివాసితులు చెబుతున్న ట్లుగా, చెరువులోకి వర్షపు నీరు చేరడంతో మసీదు ప్రాంగణం మరియు ఇళ్లలోకి నీళ్లు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాబోయే రెండు రోజులలో తుఫాన్, భారీ వర్షాలు వస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, పరిస్థితి మరింత విషమించ వచ్చని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిపిఎం పార్టీ నాయకుడు కరి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, "ఈ ప్రాంతం చెరువు ప్రాంతమని ప్రభుత్వానికి తెలుసు. అయినా ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఇళ్లపట్టాలు జారీ చేసి ప్రజలు ఇళ్లు కట్టుకున్నారు. ఇప్పుడు నీరు మసీదులోకీ ఇళ్లలోకీ వచ్చి ప్రజలు ప్రమాదంలో ఉన్నారు. వెంటనే మున్సిపాలిటీ అధికారులు వచ్చి చెరువు నీటిని పక్కకు మళ్లించే చర్యలు తీసుకోవాలి,"అని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజలు మున్సిపల్ అధికారులు, రెవెన్యూ శాఖ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీమ్ తక్షణమే స్పందించి చెరువు నీరు మసీదు మరియు ఇళ్లలోకి రాకుండా తాత్కాలిక గాడి లేదా పంప్ సెట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# నష్టాల సత్వర అంచనాలకు డ్రోన్ సాంకేతికత వినియోగం

**ప్రతి మండలానికి ప్రత్యేక డ్రోన్ సర్వే బృందం ఏర్పాటు**
**తక్కువ సమయంలో కచ్చిత మైన, పారదర్శక నివేదిక తయారీకి అవకాశం**
**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్‌టీఆర్ జిల్లాలో మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పంటలు, రహదారులు, వంతెనలు, గృహాలు తదితర మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాన్ని వేగవంతంగా, కచ్చితం గా, పారదర్శకంగా అంచనా వేసేందుకు డ్రోన్ సాంకేతికతను వినియోగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు.
బుధవారం కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో కలెక్టర్ లక్ష్మీశ తుఫాను నష్టాల ప్రాథమిక అంచనాల కోసం డ్రోన్ కార్పొరేషన్ అందించిన డ్రోన్ల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "తుఫాను ప్రభావిత ప్రజలకు వేగంగా సహాయ సహకారాలు అందించేందుకు, ఆధునిక సాంకేతికత కీలకంగా పనిచేస్తోంది. జిల్లాలోని 20 మండలాలకు ఒక్కో



డ్రోన్ సర్వే టీమ్‌ను నియమించాము. సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే, డ్రోన్ సాంకేతికత ద్వారా తక్కువ సమయంలో పెద్ద విస్తీర్ణంలోని నష్టాన్ని కచ్చితంగా గుర్తించవచ్చు," అని అన్నారు.
హై రిజల్యూషన్ చిత్రాలు, వీడియో ఫుటేజీ ద్వారా కూడా అంచనా ప్రక్రియను మరింత సులభతరం చేయవచ్చని ఆయన వివరించారు.
మానవులు వెళ్లేందుకు ఇబ్బందికరమైన ప్రాంతాల్లో కూడా డ్రోన్లు చేరి అక్కడి పరిస్థితులను విశ్లేషించేందుకు వీలు కల్పిస్తాయన్నారు.



డిజిటల్ మ్యాపులు, ఫోటోలు, 3%ఐ% నమూనాల రూపంలో పంటనష్టం నివేదికలు రూపొందించడం ద్వారా పారదర్శకతను మరింత పెంచవచ్చని కలెక్టర్ తెలిపారు.
పునరుద్ధరణ పనులకు మద్దతు
డ్రోన్ సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా పునరుద్ధరణ మరియు పునర్నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ప్రజల కు అవసరమైన సహాయాన్ని త్వరగా, సమర్థవంతంగా అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# నందిగామలో మొంథా తుఫాన్ ప్రభావం

## - చందాపురం వద్ద నల్లవాగు వరద పరిస్థితులను పరిశీలించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నందిగామ మండలంలో వరద పరిస్థితులు తీవ్రరూపం దాల్చాయి. చందాపురం గ్రామం వద్ద నల్లవాగులో నీటి మట్టం పెరుగుతుండటంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం అధికారులతో కలిసి ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితి లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ, "ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యం. తుఫాన్ తీవ్రత తగ్గే వరకు ప్రజలు ఇళ్లలోనే ఉండాలి. ప్రమాదకరంగా పొంగుతున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయరాదు," అని సూచించారు. తుఫాన్ ఉధృతి కొనసాగుతున్నందున అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, అవసర మైన రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే, వరద ప్రభావిత ప్రాంతాల్లో హెల్ప్‌లైన్ నంబర్లను విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రజలకు తాజా అప్‌డేట్‌లు అందించాలని ఆమె అధికారులకు సూచించారు.
ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, ఆర్డీఓ బాలకృష్ణ, ఏసీపీ తిలక్, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, అధికారులు, కూటమినేతలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి సమాయత్తం చేసిన తీరు అద్భుతం

**ఆయన ముందస్తు చర్యల వల్లే ముప్పు నివారించగలిగాం -ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**
తుఫాను సహాయక చర్యలపై ఎన్‌టీఆర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి %ఓ% రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకుయంత్రాంగాన్ని అద్భుతంగా సమాయత్తం చేశారని, ఎన్‌టీఆర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి %ఓ% రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో తుఫాను సహాయక చర్యలను జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తో కలిసి మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "ముఖ్యమంత్రి ముందుగానే యంత్రాంగానికి దిశా నిర్దేశం



చేసి, అన్నిశాఖలను సంసిద్ధం చేశారు. ఆ సన్నద్ధత కారణంగానే తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించ గలిగాం," అన్నారు.
అదేవిధంగా, కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని, తుఫాను ముప్పు ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు సురక్షితంగా తరలించారని తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏ సమస్య వచ్చినా సత్వర పరిష్కారం జరిగేలా వ్యవస్థను అమలు చేశామని చెప్పారు.బుడమేరు, ప్రకాశం బ్యారేజ్ లలో నీటి ప్రవాహం తక్కువగానే ఉందని పేర్కొన్నారు. తుఫాను అనంతరం వ్యాధులు ప్రబల కుండా వైద్య విభాగం అన్ని చర్యలు చేపట్టిందని, పాము కాటు మందు సహా అవసరమైన అన్ని ఔషధాలు అందుబాటులో ఉంచామని తెలిపారు.ఈ సమావేశంలో వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం, డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ ప్రభావిత పునరావాస కేంద్రాలను సందర్శించిన తంగిరాల సౌమ్య




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలో బుధవారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మొంథా తుపాన్ ప్రభావిత పునరావాస కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంలో డివిఆర్ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు బాబు జగ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్ ను పరిశీలించారు.
అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమి నేతలతో కలిసి,



పునరావాస కేంద్రాల్లో తుఫాన్ బాధితులతో ప్రత్యక్షం గా మాట్లాడి, భోజనం, తాగు నీరు, వైద్యం, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల పరిస్థితిని తనిఖీ చేశారు.తంగిరాల సౌమ్య అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని, చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. బాధితులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహాయం అంది స్తుందని భరోసా ఇచ్చారు.

# తుపాన్ సమయంలో వైద్య సేవలు నిరంతరం కొనసాగించా లని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**
మొంథా తుపాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో, నందిగామ పట్టణంలోని డివిఆర్ ఏరియా హాస్పిటల్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం సందర్శించారు.
సందర్శనలో ఆమె: రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు పరిశీలించారు. అవసరమైన ఔషధ నిల్వలు, అత్యవసర సిబ్బంది విధులు, మరియు పూర్తిస్థాయి వైద్య సహాయా లు సమర్థవంతంగా నిర్వహించ మని వైద్య అధికారులకు ఆదేశించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల నుండి ఆసుపత్రికి తరలింపబడే బాధితులకు తక్షణ చికిత్స అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యుత్, నీటి సరఫరా



మరియు శానిటేషన్ సేవలు నిరంతరం కొనసాగేలా సంబంధిత శాఖలతో సమన్వయం అవసరమని తెలిపారు. హాస్పిటల్ సందర్శన లో హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ



కృష్ణకుమారి, మున్సిపల్ అధికారులు, వైద్య సిబ్బంది, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వర్షపు నీరు నిలవకుండా ఎన్‌టీఆర్ జిల్లాలో పకడ్బందీ చర్యలు

**- మంత్రి సత్యకుమార్ యాదవ్ పరిశీలన**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్‌టీఆర్ జిల్లాలో ముఖ్య రహదారులు మరియు లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవ కుండా చర్యలు చేపట్టబడ్డాయి. మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ లోబ్రిడ్జ్ వాననీటి పంపుహౌస్‌ను పరిశీలించి ఎనిమిది మోటార్ల పనితీరును గమనించారు. మునిసిపల్ ఇంజినీర్ల ద్వారా పంపుహౌస్ పనితీరుపై పూర్తి వివరాలు అందించారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర హెచ్ఎం మార్గదర్శకత్వం లో ప్రత్యేక బృందాలు వర్షపు నీరు నిలకడగా ప్రవహించేలా చర్యలు చేపట్టుతున్నాయి. మంత్రి సత్యకుమార్ యాదవ్, నీరు నిలిచిపోతే అంటు వ్యాధులు, విష జ్వరాలు ప్రబలే అవకాశముందని, అందుకే ఎక్కడా వర్షపు నీరు నిలవ కుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# జగ్గయ్యపేటలో భారీ వర్షాలు

## -ఎమ్మెల్యే, చైర్మన్ స్వయంగా వరద ప్రదేశాలు పరిశీలన







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**

బంగాళాఖాతంలో ఏర్పడిన మొంతా తుఫాన్ ప్రభావంతో జగ్గయ్యపేట పట్టణంలో, ముఖ్యంగా ఆర్టీసీ కాలనీ, వేపల వాగు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ పరిస్థితుల కారణంగా కొన్ని ప్రాంతాలు వరద ముంపు ప్రమాదానికి లోనవుతాయి. ఈ నేపథ్యంలో శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మరియు మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర స్వయంగా ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు.

**ఎమ్మెల్యే సూచనలు :**

వరద ముంపు ప్రాంతాల ప్రజలు తక్షణమే సురక్షిత ప్రాంతాల (తాత్కాలిక పునరావాస కేంద్రాలు) కు తరలించబడాలి. విద్యుత్ స్తంభాలు, తెగిన వైర్లు దగ్గరగా వెళ్లవద్దు. తాగునీటిని మరిగించి తాగాలి, కలుషిత నీటిని వాడకూడదు. రోడ్లు, కల్వర్టులు దాటే ప్రయత్నం చేయవద్దుబీ అత్యవసరమైన ప్రయాణమే చేయాలి. పిల్లలు, పెంపుడు జంతువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలి. వార్తలు, వాతావరణ హెచ్చరికల ను తరచుగా గమనించాలి.

**చైర్మన్ వ్యాఖ్య :**

"ప్రతి ఒక్కరి సురక్షితత్వమే మా మొదటి ప్రాధాన్యత. మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు సంయుక్తం గా పనిచేస్తున్నారు. ఏవైనా సమస్యలు ఎదురైన వెంటనే మాకు సమాచారం అందించాలి," అన్నారు.

**ప్రజలకు భరోసా :**

జగ్గయ్యపేట మున్సిపాలిటీ అన్ని విధాలా సహాయం అందజేస్తుంది, ప్రజలు ధైర్యంగా ఉండవచ్చు.

# శానిటేషన్ పై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది

**మార్చి 31 నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేలా చూస్తాం**

**విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ**

**టిడ్కో, శానిటేషన్, ట్రాఫిక్ సమస్యలపై చర్చ**





**అనంతపురం కార్పొరేషన్, అక్టోబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**

నగరంలో శానిటేషన్ వ్యవస్థ గతం కంటే మెరుగుపడిందని దీనిపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధ్యక్షతన కలెక్టరేట్ లో జరిగిన జిల్లా విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో టిడ్కో ఇళ్ల ఇంకా పూర్తి కాకపోవడం, నగరంలో పారిశుద్ధ్యం, ట్రాఫిక్ సమస్యల గురించి చర్చ జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో టిడ్కో ఇళ్ల నిర్మాణం సాగలేదన్నారు. గతంలో 2112 ఇళ్ల నిర్మాణం చేపట్టగా 80 శాతం వరకు పూర్త య్యాయన్నారు. రెండు వారాల్లో ఈ పనులు పునఃప్రారంభ మయ్యేలా చూస్తామన్నారు. సబ్ స్టేషన్ కూడా దాదాపు పూర్తైందన్నారు. మార్చి 31 నాటికి 2300 ఇళ్లు పూర్తయ్యేలా చూస్తామన్నారు. పారిశుద్ధ్యం గురించి కౌన్సిల్ సమావేశంలో కూడా చర్చించామని, మంగళవారం ఉదయం తాను కూడా స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేసినట్టు వివరించారు. ప్రస్తుతం డివిజన్లలో వైసీపీ కార్పొరేటర్లు ఉండటం, ప్రభుత్వం మారిందన్న ఉద్దేశ్యంతో వీటిపై పర్యవేక్షణ లేదన్నారు. దీనిపై అధికారులతో సమావేశం నిర్వహించి.. నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పామన్నారు. దీనిపై ఇక నుంచి పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఎన్టీఆర్ మార్గ్ తో పాటు నగరంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య ఉందని.. దీని గురించి ఎస్పీతో మాట్లాడి.. తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# నాణ్యమైన విత్తనాలతో పంట దిగుబడి పెరుగుతుంది

## ఒకటి కంటే ఎక్కువ పంటలను సాగు చేయండి : జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 29)**

నాణ్యమైన విత్తనాల వాడకంతో పంట దిగుబడి గణనీయంగా పెరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. బుధవారం గోనెగండ్ల మండలం కులుమాల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో, జాతీయ ఆహార నూనె గింజల పథకం (2025%-%26) కింద రైతులకు వేరుశనగ విత్తనాలను ఆమె పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పథకం కింద గోనెగండ్ల, ఎమ్మిగనూరు, వెల్దుర్తి, పత్తికొండ, మద్దికెర మండలాల్లో మొత్తం 500 హెక్టార్లకు రూ.85.50 లక్షల విలువైన 750 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు ఉచితంగా అందజేస్తున్నామని చెప్పారు. ప్రతి రైతుకు ఒక హెక్టార్ చొప్పున సరిపడా విత్తనాలను అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న టి.సి.జి.ఎస్.1694 రకం వేరుశనగ విత్తనం అత్యుత్తమమైనదని తెలిపారు. గోనెగండ్ల మండలానికి మాత్రమే రూ.17.10 లక్షల విలువ గల 150 క్వింటాళ్ల విత్తనం అందజేస్తున్నామని, వీటిని నల్లారెడ్డి స్వామి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ (ఎఫ్ పి ఓ) ద్వారా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రైతులు ఈ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం ( కె వి కె) బనవాసి ఈ పథకానికి టెక్నికల్ సపోర్టింగ్ ఏజెన్సీగా పనిచేస్తుందని, రైతులకు విత్తనం వేసినప్పటి నుంచి పంట విక్రయించేంత వరకు అవసరమైన సలహాలు, మార్గదర్శకాలు అందజేస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా రెండు%-%మూడు రకాల పంటలు వేసుకోవాలని సూచించారు. పాడి పశువులను కూడా పెంచుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఇందుకోసం పశు సంవర్ధక శాఖ ద్వారా రైతులకు రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయిల్ పామ్ ప్రోత్సాహ కార్యక్రమంలో భాగంగా రూ.30 వేల విలువైన 150 మొక్కలను ఉచితంగా అందజేస్తున్నామని, వీటిని నాటితే మంచి లాభదాయకమైన పంట సాగు సాధ్యమవుతుందని వివరించారు. నల్లారెడ్డి స్వామి ఎఫ్ పి ఓ 8 కోట్ల టర్న్ ఓవర్‌తో విజయవంతంగా నడుస్తుండటం అభినందనీయమన్నారు. రైతులు రైతు ఉత్పత్తి దారుల సంఘాల్లో సభ్యులుగా చేరి అందుబాటులో ఉన్న ప్రయోజనాలను పొందాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ, కులుమాల%-%కైరవాడి రోడ్డు బాగు చేయాలని గ్రామస్థులు కోరినట్లు తెలిపారు. అలాగే ఎఫ్ పి ఓ తరపున కలెక్షన్ సెంటర్, కోల్డ్ స్టోరేజ్, సోలార్ ప్రాసెసింగ్ యూనిట్‌లకు భూమి కేటాయింపుపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గోనెగండ్ల మండలంలో మొత్తం 2,450 ఎకరాల ఈ%-%క్రాప్ బుకింగ్ జరిగిందని తెలిపారు. ఇందులో పత్తి 1,564 ఎకరాలు, ఉల్లి 250 ఎకరాలు, కందులు 200 ఎకరాలు, అలాగే వేరుశనగ, మిర్చి, టమాటా, క్లస్టర్ బీన్స్ పంటలు సాగు అవుతున్నాయని వివరించారు. ఉల్లి సమస్యపై మాట్లాడుతూ, గత సంవత్సరం ధరలు ఎక్కువగా రావడంతో ఈ సీజన్‌లో రైతులు పెద్దఎత్తున ఉల్లి పంట సాగు చేశారని చెప్పారు. రైతులు 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో వ్యవసాయ అధికారుల సూచనలను శ్రద్ధగా విని వాటిని పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ రాఘవేంద్ర, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో మోందా తుఫాన్ బాధితులను సేవా కార్యక్రమం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో మోందా తుఫాన్ ప్రభావంతో బాధితులను బాబు జగజీవన్ హాల్‌లో ఏర్పాటు చేసిన శరణా లయంలో న్యాయవాది షేక్ ఆజాద్, డాక్టర్ వై. అంజని, డాక్టర్ వినుకొల్లు నవీన్ బాబు, తుమ్మల అనిత తదితరులు పరామర్శించారు. బాధితుల వసతి, ఆహార వసతులు గురించి అడిగితెలుసుకున్నారు. తదుపరి, అక్కడ ఉన్న బాధితు లకు పులిహోర పంపిణీ చేసి, వారి ఆవశ్యక అవసరాలపై చర్చించారు. ఈ సేవా కార్యక్ర మం స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలోనిర్వహించబడింది.

# నందిగామలో మోంథా తుఫాన్ ప్రభావం

## : లోతట్టు ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల వరద పరిస్థితులు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**

మోంథా తుఫాన్ ప్రభావం మరియు అల్పపీడనం కారణంగా నందిగామ పురపాలక సంఘ పరిధిలో భారీ వర్షాలు కురిసాయి. ఈ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి, ప్రజల వసతి, రహదారి పరిస్థితులు భయంకరంగా మారాయి. మునిసిపల్ జి.లోవరాజు ఈ ప్రాంతాలను పరిశీలించారు. వరద నీరు చేరిన ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి ఆహార సదుపాయాలు అందజేశారు. ప్రధాన డ్రెయిన్లలో నిలిచిన వరద మరియు మురుగు నీటిని జె.సి.బీ సాయంతోతొలగించడం జరిగింది. ప్రజలకు అత్యవసరం కాకపోతే ఇళ్ల నుంచి బయటకు రాకుండా సూచనలు ఇవ్వబడ్డాయి. సమస్యలపై తక్షణం స్పందించేందుకు పురపాలక సంఘ పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది. కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.ఫణి శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ కే.దుర్గా ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ మరియు ఎలక్ట్రికల్ సిబ్బందికి రైన్ కోట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)**జగ్గయ్యపేట పట్టణానికి చెందిన కీర్తిశేషులు పేరూరి బ్రహ్మ ఉపేంద్రరావు - భారతి ట్రస్టు ఆధ్వర్యంలో, వారి అల్లుడు పోలా శ్రీనివాసరావు సౌజన్యం తో మున్సిపల్ మరియు ఎలక్ట్రికల్ శాఖ సిబ్బందికి రైన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిబ్బందిని ప్రోత్సహిస్తూ, వర్షాకాలంలో వారు ప్రజలకు అందించే సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, డీసీ కెనాల్ చైర్మన్ ఏలూరి గోపాలరావు,మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, ధారా వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మునేరు నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**




నందిగామ, బుధవారం మొంథా తుపాన్ ప్రభావంతో ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మునేరు నదిలో వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో, మునేరు నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఎగువప్రాంతాల నుంచి అధికంగా వస్తున్న వరద నీరు బుధవారం రాత్రి నాటికి దిగువ ప్రాంతాలకు చేరుకునే అవకాశం ఉంది. అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి ప్రజలకు నిరంతర సమాచారం అందించాలి. ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలి," అని తెలిపారు. అదనంగా, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు తరలించా లంటూ అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. అలాగే, నది పరివాహక ప్రాంతాల గ్రామాలు, వంతెనలు, రహదారుల పరిస్థితులను నిరంతర పర్యవేక్షణలో ఉంచాలని సూచించారు.

## టాంకసాల సుబ్బారావు జన్మదిన వేడుకల్లో సామినేని ఉదయభాను పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**

విజయవాడ, ఎనికేపాడు హోటల్ మధువన్ గ్రాండ్‌లో జనసేన నాయకులు టాంకసాల సుబ్బారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ముఖ్య అతిధిగా పాల్గొని సుబ్బారావుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు, స్థానిక కార్యకర్తలు కూడా పాల్గొని వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.



## ఎన్‌టీఆర్ జిల్లాలోనిపాఠశాలలు అక్టోబర్ 30 నుంచి ఫిట్‌నెస్ ధృవీకరణ అనంతరం పునఃప్రారంభం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ ప్రకారం, పునరావాస కేంద్రాల పాఠశాలలు మినహా అన్ని పాఠశాలలు ఫిట్‌నెస్ ధృవీకరణ పూర్తయ్యాక యథావిధిగా తెరవబడతాయి. ఫిట్‌నెస్ ధృవీకరణలో తరగతి గదులు, పైకప్పులు, ప్రహరి గోడలు, విద్యుత్ కనెక్షన్లు, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు సురక్షితంగా ఉన్నాయో లేదో పరిశీలించాలి. ఈ ధృవీకరణ ఆర్ అండ్ బీ ఇంజినీర్లు చేస్తారు, మరియు ఎంఈవోలు, తహసీల్దార్లు సరైన చర్యలు తీసుకోవాలి. పునరావాస కేంద్రాల పాఠశాల ల్లో పరిస్థితులు సాధారణ స్థితికి రాకముందు సెలవులు కొనసాగుతాయి. కలెక్టర్ సూచన ప్రకారం, సిబ్బంది, విద్యార్థులను భవనాల్లోకి అనుమతించడం ధృవీకరణ తర్వాత మాత్రమే జరగాలి.


భోజనం గ్రామం వద్ద బ్రిడ్జిపై ఉధృతంగా ప్రవహిస్తున్న కుందు

- పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు
- నారాయణపురం, చిన్నదేవులాపురం, పెద్దదేవలాపురం,
- ఎరుకల కాలనీ గ్రామాల్లో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు
- సుమారు 4 వేల ఎకరాల్లో నీట మునిగిన వరి పైరు
- పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు
- క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి
- హుటాహుటిన నారాయణపురం చేరుకున్న జాయింట్ కలెక్టర్
- అప్పటికే అక్కడే ఉన్న ఆర్డిఓ తహసిల్దార్, ఎస్సై
- ఆందోళన చెందవద్దు అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ
- 113 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

# ముంచెత్తిన మొంథా

## పొంగిన వాగులు, వంకలు -స్తంభించిన జనజీవనం




బాధితులతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**బండి ఆత్మకూరు, అక్టోబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):-**

బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా మొంథా తుఫాన్ ముంచెత్తింది. తుఫాన్ కారణంగా బుధవారం తెల్లవారుజామున బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా సుమారు 113 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో తెల్లవారే లోపు వాగులు వంకలు, పొంగి ప్రవహించాయి. దీంతో కుందూ నది ఉగ్ర రూపం దాల్చింది. మండలంలోని భోజనం, పరమటూరు, కాకనూరు గ్రామాల వద్ద వంతెనపై వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే బండి ఆత్మకూరు వద్ద మద్దిలేరు వాగు ఉప్పొంగి ప్రవహించడంతో సింగవరం, ఎరుకల కాలనీ గ్రామాలకు వెళ్లేందుకు లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. జిసి పాలెం వద్ద మద్దిలేరు వాగు, ఎల్ వాగులు గ్రామాన్ని చుట్టుముట్టాయి. ఈర్నపాడు వద్ద సంకల వాగు ఉప్పొంగి ప్రవహించింది. కాగా నారాయణపురం, చిన్నదేవులాపురం, పెద్దదేవలాపురం, ఎరుకల కాలనీ, జిసి పాలెం గ్రామాల్లోనీ లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అదే గ్రామాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి భోజన సదుపాయం కల్పించారు. ఇది ఇలా ఉండగ విషయం తెలుసుకున్న శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నారాయణపురం, చిన్నదేవలాపురం గ్రామాల్లో పర్యటించి వరద పరిస్థితిని ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. ఇళ్లలోకి వెళ్లిన వర్షపు నీరు పరిశీలించిన ఆయన అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా నిలుస్తుందని బాధితులకు ధైర్యం చెప్పారు. కాగా నంద్యాల జాయింట్ కలెక్టర్ కార్తీక్ హుటాహుటిన నారాయణపురం, చిన్నదేవలాపురం గ్రామాలకు చేరుకొని వరద పరిస్థితిని సమీక్షించారు. అప్పటికే ఆర్డిఓ నాగజ్యోతి, తహసిల్దార్ పద్మావతి, ఎస్సై జగన్మోహన్ తో పాటు టిడిపి మండల ఇన్చార్జి ముమ్మడి నాగ కృష్ణారెడ్డిలు ట్రాక్టర్ల ద్వారా నారాయణపురం చేరుకొని అక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. రెవెన్యూ అధికారులు ఉదయం నుంచి అక్కడే ఉండి వారికి అవసరమైన ఏర్పాట్లను చేశారు. అప్పటికే రెవెన్యూ అధికారులు బండి ఆత్మకూరు తహసిల్దార్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వరద పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తూ వచ్చారు. భారీ వర్షాల కారణంగా ఉప్పొంగి ప్రవహించిన వాగులు, వంకలతో రైతన్న చేతి కాడికి వచ్చిన పంట పొలాలు ధ్వంసమయ్యాయి. మండల



వ్యాప్తంగా సుమారు నాలుగు వేల ఎకరాలకు పైగా వరి పైరు నేలవాలి రైతన్నలకు తీవ్ర నష్టం కలిగించింది. భోజనం, పరమటూరు, సంత జుటూరు, పెద్దదేవలాపురం ,పార్నపల్లి, రామాపురం, ఎరుకల కాలనీ, సింగవరం, బండి ఆత్మకూరు తదితర గ్రామాల్లోని పంట పొలాల్లోకి వరద నీరు చేరడంతో పంట పొలాలు పూర్తిగా నీట మునిగి రైతన్నలను కోలుకోలేని విధంగా దెబ్బతీశాయి. దీంతో అన్నదాతలు లబోదిపోమంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలాగైనా తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. పునరావస కేంద్రాల్లో సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, వీఆర్వోలు నాగేశ్వరరావు, ఈశ్వర్ ఇతర రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.





## టూవీలర్ వెళ్లే ప్రతి వ్యక్తి,హెల్మెట్ ధరించాలి అలాగే ప్రతి డ్రైవర్ మినిమం స్పీడ్ లో వెళ్లాలి

**ఓర్వకల్ ప్రతినిధి,**
**అక్టోబర్ 29, (రిపబ్లిక్ న్యూస్)**




ఓర్వకల్లు మండలంలో ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, లేకుంటే చర్యలు తప్పవని ఎస్సై సునీల్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, సురక్షితంగా ఉండేందుకు ఇది అత్యవసరం అన్నారు. నిబంధనలు పాటించని వాహనదారులపై సంబంధిత చట్ట ప్రకారం చర్య తీసుకోబడుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక డ్రైవర్ వాళ్ళ కుటుంబం గురించి మరియు ఎదుట వచ్చే వాహనాల కుటుంబాల గురించి ఆలోచించి మినిమం స్పీడ్ లో వెళ్లాలి, మేము చెప్పే ప్రతి మాట మీ కుటుంబాల గురించి మరి ఎదుటి వాళ్ళ కుటుంబాల గురించి దయచేసి మీరు అర్థం చేసుకోవాలి లేనిపక్షంలో మీపై తగిన చర్యలు తీసుకోబడుతాయి, ఓర్వకల్ ఎస్సై సునీల్ కుమార్ చేయడం జరిగింది మేము ఏది చెప్పినా అది మీ మంచి కోసమేనని గమనించాలి

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే

**ఓర్వకల్ ప్రతినిధి,**
**అక్టోబర్ 29, (రిపబ్లిక్ న్యూస్)**



బుధవారం నాడు,కల్లూరు అర్బన్ :32వ వార్డులోని శ్రీ అశ్వర్థ నారాయణ సాయి బాబా మందిరంలో సకల దీక్ష దారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆలయ ధర్మకర్త మల్లారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమము ప్రారంభించిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు

# స్టేడియం రోడ్డులో "ఈట్ స్ట్రీట్" కు శ్రీకారం

**38 వ్యాపారులకు లక్కీడ్రా ద్వారా స్టాల్స్ కేటాయింపు**
**మొత్తం 60 స్టాల్స్ ఏర్పాటుకు ప్రణాళిక**
**700 అడుగుల విస్తారమైన రహదారిపై ఏర్పాటు**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 29)**
నగరంలోని స్టేడియం రోడ్డులో ప్రజల విహారం, చిన్న వ్యాపారుల ఉపాధి అవకాశాల దృష్ట్యా "ఈట్ స్ట్రీట్" ఏర్పాటు చేయనున్నట్లు నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు.ఈ మేరకు బుధవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో లక్కీ డ్రా నిర్వహించి, మొత్తం 60 షాపుల్లో 38 షాపులను పారదర్శకంగా వ్యాపారులకు కేటాయించారు.కమిషనర్ మాట్లాడుతూ, నగర అభివృద్ధిలో భాగంగా ఈట్ స్ట్రీట్ ప్రాజెక్ట్ కర్నూలు సిటీకి కొత్త అందాన్ని తెచ్చిపెడుతుందని అన్నారు. 700 అడుగుల వెడల్పు రహదారిపై ఒక్కో స్టాల్‌ను 120 అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వ్యాపారుల ఎంపికలో పూర్తి పారదర్శకతకు ప్రాధాన్యతనిచ్చామని, ఈట్ స్ట్రీట్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితే నగర సౌందర్యం మరింత పెరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ మనోహర్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సూపరింటెండెంట్ సుబ్బన్న, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సిఎంఎం భాస్కర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# జల దిగ్బంధనం లో అనుపూరు

## సుమారు 1000 ఎకరాల పంట నష్టం

**పంట కోతకు సిద్ధంగా ఉన్న పంట నీట మునిగి మొలక వచ్చినట్టు తెలిపిన రైతులు**

**ఎలాంటి ప్రమాదకర సంఘటనలు జరగకుండా సర్పంచ్ , పోలీస్, మరియు రెవెన్యూ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు**

**పాణ్యం,ప్రతినిధి,29,అక్టోబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మండలం లోని అనుపూరు గ్రామం కుందూ నది ఒడ్డున ఉన్నటువంటి రైతుల పొలాలు మినుము మరియు మిరప పంటలు జొన్న, మొక్కజొన్న శనిగ పంటలు నీటమునిగినవి దాదాపుగా 1000 ఎకరాల పంట నష్టం జరిగినట్టు అనుపూరు గ్రామ ప్రజలు తెలిపారు అలాగే గ్రామం మొత్తం చుట్టూ నీరు చేరడం తో రాక పోకలు లేక ఇబ్బందులు పడుతున్నారు.. రైతులు కె యన్.శరబయ్య ,ఎస్.నాగేశ్వర్ రెడ్డి శివ శేషుడు, .శీను , నారాయణరెడ్డి. జయరాముడు,ఖాజా హుస్సేన్, రామానుజనేయులు వీరి పంటలు జొన్న, మొక్క జొన్న,పొగాకు, మిరప,వరీ,శనిగ ,మినుము, ఇలా అన్నిరకాల పంట కోతకు సిద్ధంగా ఉన్న పంట నీట మునిగి మొలకెత్తడంతో రైతులు తీవ్ర నష్టం వాటిలిందని వాపోతున్నరు వెంటనే ప్రభుత్వం స్పందించి సహకరించవలసిందిగా రైతులు కోరుతున్నారు.



# మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్**

**ఆపదలో ఉన్న వారిని మానవత్వంతో ఆదుకోవాలి**

**-అడిషనల్ ఎస్పీ యోగేంద్ర బాబు**




**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులతో పాటు రెవెన్యూ, వ్యవసాయ, ఉన్నత విద్యా, తదితర శాఖల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణ అమలుపై సంబంధిత కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిదిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి గంజాయి ఇతర మత్తు పదార్థాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైతే మత్తు పదార్థాలు లభ్యమవుతున్నాయో ఆయా ప్రదేశాలను గుర్తించి పకడ్బందీ చర్యలు తీసుకునేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. అన్ని విద్యాసంస్థలు కళాశాలల్లో విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు నియంత్రణపై సంపూర్ణ అవగాహన కల్పించాలని కళాశాలల యాజమాన్య కమిటీలకు సూచించారు. ముఖ్యమైన కూడళ్లలో మాదక ద్రవ్యాల వినియోగ నియంత్రణకు సంబందించి హోర్డింగ్ లను ఏర్పాటు చేసి యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా చూడాలన్నారు.అడిషనల్ ఎస్పీ యోగేంద్ర బాబు మాట్లాడుతూ.... జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మత్తు పదార్థాల నియంత్రణకు తమ వంతు బాధ్యతగా పనిచేస్తున్నామన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధించి కళాశాలలో పాఠశాలలో ముఖ్యమైన కూడలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకొని తమకు తోచిన సాయం చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు తమ పిల్లలు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాజులదిన్నె ప్రాజెక్ట్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 29)** గోనేగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్ట్‌ను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి బుధవారం ఉదయం సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాజెక్ట్ వద్ద సాగునీటి సరఫరా పరిస్థితులు, జలాశయం నీటి నిల్వ స్థాయి, సాగు కాల్వల నిర్వహణ పనులు, మరమ్మత్తుల పురోగతిని వివరంగా పరిశీలించారు.

ఇరిగేషన్ ఎస్‌ఈ బాలచంద్ర రెడ్డి కలెక్టర్‌కు వివరణ ఇస్తూ ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని 4.5 టీఎంసీ నుంచి 5.5 టీఎంసీకి పెంచేందుకు బండ్ ఎత్తు మరియు విస్తీర్ణం పెంపు పనులు చేపట్టినట్లు తెలిపారు. అయితే కొన్ని మరమ్మత్తుల పనులు నిధుల కొరత కారణంగా నిలిచిపోయాయని వివరించారు.

దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, "సంబంధిత సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు తీసుకుంటాం" అన్నారు.కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ఎస్‌ఈ పాండురంగయ్య, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత పంట పొలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**ఆళ్లగడ్డ మండలం, రుద్రవరం మండలాల్లోని నీటమునిగిన పంట పొలాలను సందర్శించిన కలెక్టర్**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. తొలుత ఆళ్లగడ్డ మండలంలోని కోటకందుకూరు గ్రామంలో రైతు ఎం.హిమాం హుస్సేన్ సాగు చేసిన ఉల్లి పంట పొలాన్ని కలెక్టర్ పరిశీలించారు. మూడు ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేసానని, ఎకరాకు లక్ష రూపాయలు ఖర్చు చేశానని, కానీ వర్షాల కారణంగా పంట ప్రారంభ దశలోనే నీరు నిలిచిపోయి తీవ్ర నష్టం కలిగిందని రైతు కలెక్టర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు.తదుపరి కలెక్టర్ మొక్కజొన్న పంట పొలాలను కూడా పరిశీలించారు. రైతులు ఎకరాకు సుమారు 50 వేల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ, ధాన్యం కోత అనంతరం వర్షాల వల్ల పంట నష్టపోయిందని వివరించారు. ప్రభుత్వం నుండి ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు చేయాలని రైతులు కలెక్టర్‌ను కోరారు. రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలో రసూల్ బీ అనే రైతు సాగు చేసిన బొప్పాయి పంట పొలాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దాదాపు 248 ఎకరాల్లో మూడు నుంచి నాలుగు నెలల వయసున్న బొప్పాయి చెట్లు నీటిలో మునిగి ఆకులు ఎండిపోయి, వేర్లు కుళ్లిపోయి పంట దెబ్బతిన్నట్లు రైతులు వివరించారు. మొత్తం 248 ఎకరాల్లో వేసిన పంటలో సుమారు 80 శాతం వరకు నష్టం జరిగిందని రైతులు కలెక్టర్‌కు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను కారణంగా సంభవించిన పంట నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులు పంట సంరక్షణలో మెలకువగా ఉండాలని, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఆళ్లగడ్డ నుండి రుద్రవరం వరకు సర్వీస్ రోడ్డుపై రైతులు ఆరబెట్టిన మొక్కజొన్న పంటలకు వర్షాల కారణంగా ఫంగస్ పట్టి వ్యాపారులు కొనడంలేదని రైతులు వివరించగా, దీనిపై కూడా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. పంట నష్ట అంచనాలను త్వరితగతిన లెక్కించాలనీ, సంబంధిత వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, ఆళ్లగడ్డ వ్యవసాయ శాఖ ఏడి విజయ శేఖర్, రుద్రవరం మరియు ఆళ్లగడ్డ మండల వ్యవసాయ అధికారులు, తహశీల్దారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణే లక్ష్యంగా అందరూ పనిచేయాలి



**నంద్యాల క్రైం, అక్టోబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులతో పాటు రెవెన్యూ, వ్యవసాయ, ఉన్నత విద్యా, తదితర శాఖల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయం వేసి హాల్లో జరిగిన సమావేశం నందు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు సంబంధిత అధికారులకు తెలియజేశారు. మత్తు పదార్థాల నియంత్రణ అమలుపై సంబంధిత కమిటీ సభ్యులతో బుధవారం సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిదిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి గంజాయి ఇతర మత్తు పదార్థాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైతే మత్తు పదార్థాలు లభ్యమవుతున్నాయో ఆయా ప్రదేశాలను గుర్తించి పకడ్బందీ చర్యలు తీసుకునేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. విద్యాసంస్థలు కళాశాలల్లో విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు నియంత్రణపై సంపూర్ణ అవగాహన కల్పించాలని కళాశాలల యాజమాన్య కమిటీలకు సూచించారు. ముఖ్యమైన కూడళ్లలో మాదక ద్రవ్యాల వినియోగ నియంత్రణకు సంబందించి హోర్డింగ్ లను ఏర్పాటు చేసి యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# 'మొంథా' తుఫాన్ ప్రభావంతో ఆత్మకూరు సబ్ డివిజన్ లో రాకపోకలకు అంతరాయం

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో అప్రమత్తమైన సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం**

**జిల్లాలో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా ఎస్పీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**తక్షణ పోలీసు సహాయం కొరకు 112 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయండి**





**నంద్యాల క్రైం, అక్టోబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని నల్లమల్ల అడవులలో 'మొంథా' తుఫాన్ ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురవడం వల్ల సిద్దాపురం చెరువు నుండి ప్రవహించే అలుగు ఉధృతంగా ప్రవహించడం వలన దోర్నాల ఆత్మకూరు మధ్య వాహనాల రాకపోకలు అంతరాయం ఏర్పడింది. దోర్నాల మీదుగా విజయవాడకు వెళ్ళవలసిన వాహనాలను నంద్యాల గిద్దలూరు మీదుగా డైవర్షన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ముఖ్యంగా వర్షానికి వడ్ల రామాపురం గ్రామానికి రాకపోకలు నిలిచిపోవడంతో అక్కడ ప్రత్యామ్నాయ మార్గాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని ఎస్పీ పోలీసులను ఆదేశించడం జరిగింది. ఎస్పీ సిద్దాపురం చెరువు ,వడ్ల రామాపురం, భవనాసి వాగు ఆత్మకూరు టౌన్ లో వరద ప్రభావిత ప్రాంతాలలో స్వయంగా పర్యటించి పరిస్థితిని పర్యవేక్షించారు. వరద ఉధృతిని అంచనా వేయడం కొరకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని (డ్రోన్ లను) ఉపయోగించి స్వయంగా డ్రోన్ ను ఎగరవేసి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. అనంతరం ఎస్పీ ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు చేరుకొని విధి నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు అధికారులకు సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పి రామాంజీ నాయక్, ఇన్స్పెక్టర్లు రాము, సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై నారాయణరెడ్డి, ఆత్మకూరు తాసిల్దార్, ఆర్డీవో, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నంద్యాల పట్టణంలోని లోతట్టు ప్రాంతాల పరిస్థితిని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. కుందు నది పరివాహక ప్రాంతం (నందమూరి నగర్ వైపు రోడ్), వైయస్సార్ నగర్, పెద్దకొట్టాల, శ్యాం నగర్ చామకాలువ, శ్రమదానం బ్రిడ్జి, ఎస్బిఐ కాలనీ (రామకృష్ణ పిజి కాలేజ్ సమీపం) వంటి ప్రాంతాల్లో పర్యటించి వరద నీటి ప్రవాహం, కాలువల సామర్థ్యం, మరియు నివారణ చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి, కలెక్టర్ ల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమన్నారు. ప్రస్తుతం కుందు నది పరివాహక ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ ప్రజలకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో అనవసరంగా సంచరించరాదని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేసారు.




### జిల్లాలో తుఫాను పరిస్థితిపై కలెక్టర్ వివరణ

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావంతో మంగళవారం సాయంత్రం నుండి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసాయన్నారు. జిల్లాలో సగటు వర్షపాతం 10 సెంటీమీటర్లు కాగా శ్రీశైలం మండలంలో 26 సెంటీమీటర్ల మేర వర్షపాతం నమోదైందన్నారు. జిల్లాలో 10 సెంటీమీటర్లకు మించిన వర్షపాతం నమోదైన మండలాలు మొత్తం 10 ఉన్నాయన్నారు. ముఖ్యంగా నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు నియోజకవర్గాలు ఈ భారీ వర్షాలకు ఎక్కువగా ప్రభావితమయ్యాయని కలెక్టర్ తెలిపారు. వెలుగోడు రిజర్వాయర్‌కు సరైన పరిపుష్టి లేకపోవడంతో దిగువకు సుమారు 10 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం వల్ల కుందు నదిలో ప్రవాహం పెరిగిందన్నారు. అయితే నీటిని నియంత్రణలో ఉంచేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. నంద్యాల అర్బన్ ప్రాంతంలో మొత్తం ఆరు లోతట్టు ప్రాంతాలు ఉన్నాయని, వాటిలో సుమారు 1,400 కుటుంబాలు నివసిస్తున్నాయని పేర్కొన్నారు. ఎవరి ఇళ్లలోకి నీరు చేరిందో వారిని సమీపంలోని పాఠశాలలు, కమ్యూనిటీ సెంటర్ల పునరావాస కేంద్రాలకు తరలించి వారికి భోజనం, వసతి వంటి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, పంచాయతీ రాజ్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారుల సహకారంతో ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే స్పందించేలా ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పంపిస్తున్నామని వివరించారు. అలాగే పంట నష్టం మరియు ఇతర నష్టాల అంచనా వేయడం జరుగుతోందని, గురువారం సాయంత్రం నాటికి పంట పొలాల్లోని నీరు తగ్గిన తర్వాత స్పష్టమైన వివరాలు లభించే అవకాశం ఉందన్నారు. రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మొంథా తుఫాను కారణంగా ప్రతి జిల్లాలో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎదురయ్యే ఏ సమస్యలనైనా ప్రభుత్వానికి వెంటనే నివేదించడం జరుగుతోందని, ముఖ్యంగా మొక్కజొన్న, వరి, మిరప, ఉల్లి, పూల వంటి పంటలు వేసిన రైతులకు ప్రభుత్వం నుండి తగిన సహాయం అందించబడుతుందని కలెక్టర్ చెప్పారు.జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాల కారణంగా నల్లమల్ల ప్రాంతంలో కురిసిన వర్షాలు 21 వాగుల్లో ప్రవహించి కుందు నదిలో కలిశాయని తెలిపారు. దాంతో బండి ఆత్మకూరు మండలం నారాయణపురం, ఆత్మకూరు మండలంలోని భవనాసి వాగు పొంగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆత్మకూరు, బండి ఆత్మకూరు మండలాలు, మహానంది మండలం నందిపల్లి, నంద్యాల అర్బన్ ప్రాంతాల్లో మొత్తం ఆరు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వర్ష సూచన ప్రస్తుతం లేకపోవడంతో ఉప్పొంగిన వాగులు, రోడ్లమీద ప్రవహిస్తున్న నీరు తగ్గే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం, ఆత్మకూరు ప్రాంతాల్లో మాత్రమే వర్ష సూచన ఉన్నదని, మిగతా ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలకు ఈ నెల 31వ తేదీ వరకు సెలవులు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్ ఇతర అధికారులు వారి వెంట పాల్గొన్నారు.

## ఉల్లి ధర లేక పంటను ట్రాక్టర్ తో దున్నేసిన రైతు

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 29,(రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు మండలం కడివేళ్ల గ్రామానికి చెందిన రైతు గొల్ల వెంకట రాముడు, తన ఐదు ఏకరాల ఉల్లి పంటను గిట్టుబాటు ధర లేకపోవడంతో ట్రాక్టర్ తో దున్నేశాడు. లక్షలు ఖర్చు పెట్టినప్పటికీ, ప్రస్తుత ధరలు లాభదాయకంగా లేవని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైతు తెలిపాడు. కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# రాయికల్ కు రాత్రిపూట బస్సు త్వరలో ప్రారంభిస్తారు..

## -రాయికల్ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు

**రాయికల్ పట్టణం,అక్టోబర్ 29( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం కు రాత్రిపూట బస్సులు జగిత్యాల రాయికల్ వరకు నడపటానికి సిద్ధంగా ఉన్నామని జగిత్యాల డిఎం కల్పన తెలిపారని రాయికల్ మునిసిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పో జి మహేందర్ బాబు తెలిపారు

ఆర్టీసీ అధికారులు కదా! గతంలో కొత్తపేట వరకు బస్సు నడిపించింది ఆర్టీసీ అధికారులే కదా!! రాత్రిపూట కొత్తపేట వరకు బస్సులో ప్రయాణికులు ఉండడంలేదు అని కొత్తపేటలో బస్సుకు సేఫ్టీ లేదాని అందుకే రాయికల్ వరకు నైట్ హల్టు బస్సులు నడుపుతామని ఆమె అన్నారు అని డాక్టర్ మహేందర్ బాబు తెలిపారు

ఇదిలా ఉండగా రాయికల్ నైట్హల్ట్ బస్సు కొరకు ప్రభుత్వం యొక్కఅనుమతి తీసుకొస్తున్నామని సంబందించిన అధికారుల నుండి మాపై ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆర్టీసీ అధికారులు వాపోతున్నారు ప్రజలకు కావాల్సింది బస్సు నైట్ హార్ట్ బస్ కావాలని రాయికల్ మండల ప్రజలు కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే



సంజయ్ కుమార్ ను అలాగే మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ప్రజలు కోరుతున్నారు రాయికల్ అభివృద్ధికి బస్సు నడపటానికి ఎవరు ప్రయత్నించిన వారిని స్వాగతిస్తామని




మాకు బస్ కావాలి అంతేకానీ పార్టీలకు సంబంధం లేదని రాయికల్ అభివృద్ధికి ఎవరు ఏమిచేసిన ఎ అధికారులు అయిన రాజకీయ నాయకులైన అభివృద్ధి చేస్తే అంటే పార్టీలకు అతీతంగా అందరం ఏకమవుతమని డాక్టర్ మహేందర్ బాబు అన్నారు ఇదిలా ఉండగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల డిఎంకు కరీంనగర్ ఆర్ ఎం కు లేటర్లు రాశాడు అని మహేందర్ బాబు తెలిపారు

# రాయికల్ అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాయికల్ తాసిల్దార్ నాగార్జున



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 29( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన అయ్యప్ప దేవాలయంలో నాగార్జున మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి గిరిధవర్ దాసరి పద్మయ్య లు ప్రత్యేక పూజలు నిర్వహించారు తరువాత వారికీ ఆలయామర్యాదలాతో ప్రధాన అర్చకులు మునుగోటి సత్యం శర్మ తాసిల్దార్ నాగార్జునను మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి లను సాలువ తో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయా ప్రధాన అర్చకులు మునుగోటి సత్యము శర్మ ఆలయ పరిసరాలను దగ్గరుండి అన్ని చూయించాడు

# జగిత్యాల జిల్లాలో భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

## -జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**రాయికల్ పట్టణం,అక్టోబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా లో మోంతా తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం అన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారువాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని మరియు అందరు అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.. నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అల్లీపూర్ సింగరావుపేట్ గ్రామాలలో పో లాస శాస్త్రవేత్తల పర్యటన





**రాయికల్ పట్టణం,అక్టోబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్, సింగరావుపేటలో నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం అను కార్యక్రమంలో బాగంగా జె. జి. యల్. 24423 రకాన్ని సాగుచేసిన నల్లూరి లక్ష్మి జగదీశ్వర్ ను పోలస దత్తత అల్లిపుర్ సింగరాపు పెట్ గ్రామాలలో వరి పొలాన్ని సందర్శించి క్షేత్ర దినోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ జె. జి. యల్. 24423 రకం బాగుంది అని దిగుబడి బాగా వస్తుంది అని తెలిపారు. అదే విధంగా తన తోటి రైతు సోదరులకు ఈ రకాన్ని కోసిన తరువాత ఇస్తాను అని మరియు తన పొలములోనే యాసంగికి సాగుచేస్తాను అని తెలిపారు. అదే విధంగా డా. పి. స్పందన, వై. స్వాతి శాస్త్రవేత్తలు, ఏ. యి. ఓ. సతీష్ గారు చిన్న రెడ్డి సాగు చేస్తున్న పసుపు పంట ను చుసి దుంప తొలిచు ఈగ ఉందని తెలిపి కార్బోఫురాన్ 3% సి. జి. గుళికలను ఎకరానికి 10 కిలోల చొప్పున వేయాలి అని సూచించారు అదే విధంగా మర్రి ఆకు తెగులను గమనించడం జరిగింది. దీని నివారణకు ప్రోపికొనజోలు అనే మందును ఎకరానికి 200 మీ. లీ లా చొప్పున పిచికారీ చేయాలనీ తెలిపారు

# జగిత్యాల జిల్లాలో మై భారత్ మేర యువ భారత్ కేంద్రం ఏర్పాటు చేయలి

## -నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు వినతిపత్రం

## - భూపతిపూర్ సామాజిక కార్యకర్త మోతె అంజయ్య

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ సామాజిక కార్యకర్త మొతె అంజయ్య మై భారత్ మేరా యువ భారత్ కేంద్రం ఏర్పాటుకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులకు పంపిన వినతి పత్రం లో కోరారు కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ అధీనంలో జగిత్యాల జిల్లాలో మై భారత్ మేర యువ భారత్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు పంపిన వినతి పత్రం లో పేర్కొన్నారు.2016 లో కొత్త జిల్లా ఏర్పడినప్పటికీ మై భారత్ మేర యువ భారత్ కేంద్రం, ఉమ్మడి జిల్లా కేంద్రం లోనే ఉందన్నారు. జిల్లాలో ఇట్టి కేంద్రం ఏర్పడితే యువజన సంఘాల నిర్మాణం, పటిష్ట, యువతకు నైపుణ్యాభివృద్ధితో పాటు సన్మార్గం లో తీసుక పోవడానికి దోహదపడుదన్నారు



# తల్లిదండ్రుల వల్లే పిల్లలు చెడు వేసనాలకు గురవుతున్నారని విద్యార్థులు మంచి భవిష్యత్తును కాపాడుకోవాలి

## -రాయికల్ పోలీస్ ఎస్సై సిహెచ్ సుధీర్ రావు

**రాయికల్ పట్టణం,అక్టోబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
తల్లిదండ్రుల గరబాము తో పిల్లలకుమొబైల్ టెలిఫోన్లు మోటార్ సైకిల్ ఇచ్చి వాళ్ల భవిష్యత్తును నాశనం చేస్తుంది తల్లిదండ్రులే 14 సంవత్సరాలు ఉండే అబ్బాయికి మోటార్సైకిల్ ఇవ్వడం వల్ల తల్లిదండ్రులు సమాజం ఇంటిలో నష్టపోయేది విద్యార్థులే అందుకే విద్యార్థి దశ నుండి మంచి గుణగణాలతో మెదలావ్వాలని మంచి చదువు మీకు ఉజ్వల భవిష్యత్తు ఇస్తుందని పోలీస్ అమరవిరులా వారోత్సవాలు సందర్భంగా రాయికల్ సబ్ ఇన్స్పెక్టర్ చిట్నేని సుధీర్ రావు అన్నారు భవిష్యత్తు అనేది మీ విద్యార్థులది ఈ భవిష్యత్తును కాపాడుకోవాలన్నా మీది చిన్నప్పుడు చదువు అంటే కష్టంగానే ఉంటుంది కానీ అది మీ భవిష్యత్తును మార్చుతుందని ఈ విషయాన్ని విద్యార్థి గ్రహించాలని మత్తు పదార్థాలకు అలవాటు పడద్దని ఈ మధ్యలో గంజాయిని మత్తు పదార్థం తాగి విద్యార్థులు



వారి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అలా మీరు కావద్దని చదివే నిన్ను ప్రపంచానికి పరిచయం చేస్తుంది ఆ చదవడం ఆ చదువును నమ్ముకో అని విద్యార్థులకు సుదీర్ రావు హితవు పలికారు తెలంగాణ మోడల్ స్కూల్ ఇటిక్యాల పోలీస్ అమర వీరుల వారోత్సవాలు భాగంగా సైబర్ నేరాలు, డ్రగ్స్ నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు, మూఢ నమ్మకాలు, ఆధునిక చట్టాలు మీద పోలీస్ కళా



బృందం చేత పాటలతో కళాబృందాలు ఎంత వినోదంగా విస్తృతంగ పాటలతో విద్యార్థులను మైమరిపి%శీ%చారు విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో రాయికల్ మండల ఎస్ ఐ సుధీర్ రావు ఏఎస్ఐ దేవేందర్ పోలీసులు ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ కుమార్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీస్ కళా బృందంతో పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29( రిపబ్లిక్ న్యూస్ )**
ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే దగ్గర ఉండే విధంగా అత్యంత నాణ్యత ప్రమాణాలతో సమీకృత కార్యాలయాల సముదాయం. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులన ఆదేశించారు. బుధవారం తూప్రాన్ మండలంలోని రావెల్లి లో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే బాలికల పాఠశాల కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలో నూతన పిహెచ్సి నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. నిర్మాణంలో ఉన్న సమీకృత కార్యాలయ సముదాయాన్ని పరిశీలన చేశారు.గురుకుల పాఠశాల కళాశాలలో వంటగదిని,వంట సామాగ్రిని , వండిన భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న



భోజనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థినిలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించి విద్యార్థులు ఎలాంటి అసౌకర్యాలు గురికాకుండా చూడాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు చదువుకొని మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మున్సిపల్ పరిధిలో



నూతన పిహెచ్సి భవన నిర్మాణాన్ని స్థల పరిశీలన చేశారు.

ఎంత మేరకు స్థలం అవసర పడుతుందో, ఏ విధంగా భవన నిర్మాణం చేయాలో అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న సమీకృత కార్యాలయాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డిఓ జయచంద్ర, రెడ్డి తాసిల్దార్లు ఉన్నారు.

# జూబ్లీహిల్స్ బైపోల్ ఎన్నికల్లో బి ర్ఎస్ విజయం ఖాయం

**ఆందోల్ ప్రతినిధి అక్టోబర్ 29( రిపబ్లిక్ న్యూస్**
ఆందోల్ నియోజకవర్గం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెను గు రాజయ్య మాట్లాడుతూ జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో బి ఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో మాగంటి సునీత గెలుపు ఖాయం అని అనేక సర్వేలు వస్తున్నప్పటికీ గత పది సంవత్సరాల్లో కెసిఆర్ చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో నాటకపోయి అడుగడుగునా కెసిఆర్ ఆనవాళ్లు కనిపిస్తా ఉన్నాయి ఈ రాష్ట్రానికి కెసిఆర్ ఏ సరైన నాయకులు పరిపాలకులు ప్రజా శ్రేయస్సును కోరుకునే విధంగా ముందుకు సాగే నాయకుడు అని ప్రజలు కోరుకుంటా ఉన్నారు ఎందుకంటే ఆయన చేసినటువంటి సంక్షేమ పథకాలు ఒకటి కాదు రెండు కాదు ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా ప్రజలకు అనేక రకాలుగా రైతు బీమా నుంచి మొదలు పెడితే రైతు బంధు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దళిత బంధు మత్స్యకారులకు చేపల పెంపకం ఒంటరి మహిళలకు పెన్షన్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా రకాలుగా అనేకసంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తి బాధ్యత తీసుకొని రాష్ట్రాన్ని ముందుకు సాగించడంలో కీలక పాత్ర పోయించిన కెసిఆర్ వైపే జూబ్లీహిల్స్ ప్రజలు ఉన్నారని కచ్చితంగా జూబ్లీహిల్స్ లో బి ఆర్ఎస్ విజయ డంక మోగిస్తుందని ఆయన అన్నారు



# ప్రభుత్వ అనుమతి లేనిది పర్యావరణను కాపాడడం సాధ్యం కాదు :జిల్లా కలెక్టర్ ఆదేశం

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29( రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలోని మైనింగ్, క్వారీ లీజు రెన్యువల్ మరియు నూతన క్వారీల మంజూరు కొరకు రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యాయనం సంస్థ (సీయా) జారీ చేసే పర్యావరణం అనుమతి తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి కి అత్యంత ఆవశ్యకమైన జిల్లా సర్వే నివేదికను పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మరియు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం మెదక్ జిల్లా సర్వే నివేదికను రూపిందించడం జరిగింది అన్నారు. ఇట్టి డ్రాఫ్ట్ జిల్లా సర్వే నివేదికను ప్రజా అభిప్రాయం కొరకు జిల్లా వెబ్ సైట్ లో పొందుపర్చడం జరిగింది. ఇట్టి డ్రాఫ్ట్ జిల్లా సర్వే నివేదిక పై అభిప్రాయాలను admg.medak@gmail.com,కు లేదా జిల్లా మైనింగ్ కార్యాలయం 21 రోజుల లోపు పంపగలరు అని జిల్లా కలెక్టర్ తెలిపారు.



# వర్షాలకు నీట మునిగిన వరి

## రైతుల ఆవేదన వ్యక్తం



**రాయికల్ పట్టణం, అక్టోబర్29,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్పపీడన ద్రోని ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలులు రాయికల్ మండలంలో తీవ్ర నష్టం మిగిల్చాయి, జగిత్యాల జిల్లా రాయికల్లో వరి పంట నీట మునిగి, పొలాలు చెరువుల మారినాయని రైతుల ఆవేదనకురైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరునెలలు శ్రమించి పండించిన పంట చేతికి రాకముందే వర్షాల బారిన పడటంతో రైతులు కంటతడి పెడుతున్నారు, మట్టి తడవడంతో పంట కూలిపోగా పొలాల్లో నిలువ ఉన్న నీటిని తొందరగా తొలగించాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు వర్షం ఆగకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటూ క్షేత్రస్థాయి పరిశీలన చేసి తక్షణ నష్టపరిహారం అందించడని డిమాండ్ చేశారు

# తుఫానుకు ఎదురీదిన ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం
## -అప్రమత్తంగా ప్రజల పక్కన అధికారులు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లాలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, ఆర్డీవోలు కె.చైతన్య, కె.మాధురి, కె.బాలకృష్ణలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా సహాయక చర్యలు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ నీరు నిలిచిన హెచ్‌బీ కాలనీ, స్వాతి థియేటర్ రోడ్, భవానిపురం, లేబర్ కాలనీ పునరావాస కేంద్రాలను పరిశీలించారు. నున్న గ్రామంలోని చెరువు, జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారికి స్వయంగా భోజనం వడ్డించారు. కే.తాడేపల్లి గ్రామంలో ఏర్పాటైన కేంద్రంలో భోజనం, ఆరోగ్య, శానిటేషన్ ఏర్పాట్లను సమీక్షించారు. తిరువూరు ఆర్డీవో కె.మాధురి తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి, ప్రజలతో కలిసి అల్పాహారం చేశారు. చింతలపాడు, చౌటుపల్లి గ్రామాల వద్ద పొంగిపొర్లుతున్న వాగులను పరిశీలించి, రాకపోకలు నిలిపివేయాలని సూచించారు. ఏ.కొండూరు మండలం పాత కొండూరు గ్రామంలో నీరు నిలిచిన ఇళ్ల వద్ద జెసిబితో పూడిక



తొలగింపు జరిపించారు. రెడ్డిగూడెం మండలంలో పంట నష్టం పరిశీలించి రైతులకు భరోసా కల్పించారు. విజయవాడ ఆర్డీవో కె.చైతన్య మాచవరం రెవెన్యూ కాలనీ, ఫ్రేజర్ పేట, విజయ రాకేష్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి, చెట్లు కూలిన ప్రాంతాల్లో వెంటనే శుభ్ర పరిచే పనులు చేపట్టించారు. నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి %ణ౦=% కాలనీ, పాత బస్టాండ్ ప్రాంతాలను పరిశీ లించి, డ్రైనేజీ అడ్డంకులు తొలగింపజేశారు. చెన్నాపురం రోడ్డులో పొంగిపొర్లుతున్న వాగు వద్ద రాకపోకలు నిలిపివేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కంచికచర్ల, వీర్లుపాడు మండలాల్లో



వాగులు, ఛానెల్‌ల పరిస్థితిని సమీక్షించారు. జిల్లా యంత్రాంగం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సురక్షిత స్థలాంతరణ, పునరావాసం, అవసరమైన ఆహారం, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించింది.

# గొల్లమూడి ప్రభుత్వఆసుపత్రిలో
# వాచ్మెన్ అవకతవకలు...
## స్థానికులు చర్యలు కోరుతున్నారు

**ఎన్టీఆర్ జిల్లా గొల్లమూడి, అక్టోబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలంలోని గొల్లమూడి ప్రభుత్వ ఆసుపత్రి లో నైట్ వాచ్మెన్‌గా పనిచేస్తున్న రాజేష్‌పై అవకతవకల ఆరోపణలువెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రిలో విధులు నిర్వర్తిం చాల్సిన రాజేష్, తన స్థానంలో వెంకట్రావమ్మ అనే మహిళను పెట్టి పనులు చేయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వెంకట్రావమ్మ మీడియాతో మాట్లాడుతూ, "నేను నాలుగేళ్లుగా ఇక్కడ పని చేస్తున్నాను. రాజేష్ నైట్ వాచ్మెన్‌గా, సానిటరీ సిబ్బందిగా కూడా ఉంటాడు. తాను విధులకు




అరుదుగా వస్తాడు. నాకు నెలకు ?3000 చెల్లించి తన స్థానంలో పనిచేయ మంటాడు" అని వెల్లడించింది.ఆసుపత్రి సిబ్బంది మాట్లాడుతూ, "రాజేష్ ప్రవర్తన వల్ల మాకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాత్రిపూట ఆసుపత్రి పరిసరాల్లోఅసాంఘిక కార్యక్రమాలుజరుగుతున్నాయి. అతనిని ఇక్కడి నుంచి బదిలీ చేయాలని మేము కోరుతున్నాము. ఏదైనా ప్రశ్నిస్తే బెదిరింపులు చేస్తాడు" అని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది సంయుక్తంగా ఈ విషయంపై ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# జర్నలిస్టు మస్తాన్‌కు
# జర్నలిస్టు సంఘ నాయకుల చేయూత

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్29 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ స్థానిక జర్నలిస్టు మస్తాన్ అనారోగ్యంతో బాధ పడుతుండగా, జర్నలిస్టు సంఘ నాయకులు ఆయనకు అండగా నిలిచారు. గతంలో గుండెకు బైపాస్ సర్జరీ జరిగిన మస్తాన్ ఇటీవల కొంత అస్వస్థతకు గురికావడంతో నందిగామలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘ జాతీయ నాయకులు పి. మీరాహుస్సేన్ ఖాన్, జిల్లా నాయకులు అకుల వెంకటనారాయణ, పఠాన్ సైదాఖాన్, జర్నలిస్టులు



హామీద్, అన్నవరపు చంద్రశేఖర్ తదితరులు మస్తాన్ ను పరామర్శించారు. సంఘం తరపున రూ.5,000 నగదు, 25 కిలోల బియ్యం, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగ ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, %ఞూదీఔజీూ% వ్యవస్థాపక అధ్యక్షుడు పి. మీరా హుస్సేన్ ఖాన్ మాట్లాడుతూ %-% "మస్తాన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాం. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం ఇవ్వాలన్నది మన అందరి బాధ్యత" అన్నారు.జర్నలిస్టు మస్తాన్ కు సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుం దని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# 'స్కిల్ డెవలప్మెంట్' అధికారులు తీరు పై ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అగ్రహం
## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

**కాకినాడ జిల్లా రిపబ్లిక్ న్యూస్**
: నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కిల్ డెవలప్మెంట్ స్కీం పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షాన్మోహన్ నేతృత్వంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశంలో శాఖల వారీగా జరిగిన చర్చ లో భాగంగా జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ ప్రగతిపై వాడి వేడి చర్చి జరిగింది. ఇందులో భాగంగా ఈ పథకం ద్వారా ఎంతమంది నిరుద్యోగులు శిక్షణ పొందారు, ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు



కల్పించారని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నించగా సంబంధిత అధికారులు పొంతనలేని సమాచారం ఇవ్వడంతో ఎంపీ ఉదయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా లో 7 స్కిల్ హబ్ సెంటర్ల ద్వారా 2023-24 లో 886 మంది శిక్షణ పొందితే 396 మందికి,2024-25 లో 631 మంది శిక్షణ పొందితే కేవలం 201 మంది మాత్రమే ఉపాధి అవకాశాలు కల్పించడంపై అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ స్కీమ్ ద్వారా కోట్లాది రూపాయలకు ఖర్చు చేస్తుంటే అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను సైతం ప్రజా ప్రతినిధులకు చెప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ హెచ్చరించారు. అలాగే కాకినాడ జిల్లాలో ఉన్న షిప్ బిల్డింగ్ యూనిట్, ఆయిల్ కంపెనీలు, ఇతర కర్మాగారాలను అధికారులు సందర్శించి ఏఏ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉన్నాయో స్టడీ చేసి ఆ దిశగా నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇస్తే ఉపాధి అవకాశాలు సులభంగా పొందే అవకాశం ఉంటుందని ఆ దిశగా అధికారులు ప్రయత్నాలు చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సూచించారు.

## మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో
# శ్రీపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం

**గుత్తి అక్టోబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)**
మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీపురం గ్రామంలో గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు శ్రీపురం గ్రామం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెవుల మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం
అనంతపురం జిల్లా గుత్తి మండలం శ్రీపురం గ్రామంలో కోటి సంతకాలు రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు గుంతకల్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా నైరుతి రెడ్డి, ఎంపీపీ విశాలాక్షి, సుభాష్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చెవుల సునీల యాదవ్, మైనుద్దీన్, మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టామన్నారు. వైసిపి కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ ఆపేందుకు చేయూతనివ్వాలని అన్నారు.కోటి సంతకాల సేకరణ పూర్తి చేసి గవర్నరు సమర్పిస్తామన్నారు ఈ కార్యక్రమాల్లో పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ పట్టణ కన్వీనర్ హుస్సేన్ పీరా, గోవర్ధన్ రెడ్డి ఎంపీపీ విశాలాక్షి ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య యాదవ్, సుభాష్ రెడ్డి, మైనుద్దీన్, మధుసూదన్ రెడ్డి మరియు గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకులు వైసిపి యూత్ లీడర్లు యూత్ మహిళలు గ్రామంలోనే ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు అలాగే



మున్సిపల్ కౌన్సిలర్లు వాల్మీకి శివరాం,వరదరాజులు, వైసిపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎంబిబిఎస్ చదవాలనుకున్న విద్యార్థులు కలలు చెడిపేయడానికి పూనుకుందని మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఎంబిబిఎస్ చదివి డాక్టర్ అనుకున్న విద్యార్థుల ఆశయాలపై నీళ్లు చల్లినట్లు అవుతుందని మాజీ మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీ లను నిర్మిస్తే కొనసాగించాలి గాని ప్రైవేటీకరణ చేసి అధికార కూటమి ప్రభుత్వ నాయకులు కాలేజీలు పెట్టుకున్న వారికి ప్రయోజనం చేకూర్చేందుకు ఎస్సీబీసీ మైనారిటీ కులాల విద్యార్థులు ఎంబిబిఎస్ చదవాలనుకుంటున్న విద్యార్థుల కలలను అరిస్తుందని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం త్వరలోనే దించడానికి ఇలాంటి పాలన నమ్మించి మోసం చేస్తానని చంద్రబాబు గురించి మరల చెప్పాల్సిన అవసరం లేదు ఉచిత బస్సు వల్ల ప్రయోజనం ఏముంది ప్రజలకు పనికొచ్చే కార్యక్రమాలు చేపట్టాలని సంవత్సరాల కాలంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యకి వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి ముందుకు దేశంలోనే మన రాష్ట్రంలో నాడు నేడు ప్రభుత్వ బడులను మార్చేసిన ఘనత మన సీఎం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మేము కార్యకర్తలారా గర్వంగా చెబుతాం ముద్దు నిద్రలో ఉన్న ప్రభుత్వాన్ని నిద్రలేవడానికి బోటి సంతకాల సేకరణతో ప్రతి ఒక్కరూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వద్దు. పూర్తిగా గవర్నమెంట్ ఆధీనంలో కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెవుల సునీల యాదవ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అవసరమయ్యే విధంగా పరిపాలన ప్రజల వద్దకే తీసుకొచ్చాడని ఆనాడు గాంధీజీ చెప్పిన గ్రామ స్వరాజ్యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని విద్యార్థులకు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ విద్యా దీవెన వసతి దీవెన అమ్మ ఒడి పథకాలతో విద్యకు పెద్దపీట వేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని అని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమాల్లో పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ పట్టణ కన్వీనర్ హుస్సేన్ పీరా, గోవర్ధన్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య యాదవ్ మరియు గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకులు వైసిపి యూత్ లీడర్లు యూత్ మహిళలు గ్రామంలోనే ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు అలాగే మున్సిపల్ కౌన్సిలర్లు వాల్మీకి శివరాం,వరదరాజులు, రామ్ రంగారెడ్డి మరియు గుత్తి పట్టణ సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు

# పోలీస్ అమరవీరుల సంస్కరణ
# వారోత్సవాల్లో భాగంగా కొవ్వొత్తుల ర్యాలీ



**గుత్తి అక్టోబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బుధవారం మహర్షి దయానంద గురుకులం విద్యార్థులు, పోలీసులు సంయుక్తంగా కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు.ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ గుత్తి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది.పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించు కుంటూ విద్యార్థులు, పోలీసులు కలసి మౌనం పాటించారు.ఈ సందర్భంగా ప్రజలు వీధుల వెంట నిలబడి పోలీసు సేవల పట్ల సంఘీభావం వ్యక్తం చేశారు.పోలీసు అమర వీరులు తమ కుటుంబాలను, ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల భద్రత కోసం పని చేస్తారనే భావన ప్రజల్లో కనిపించడం గమనార్హం అని పాల్గొన్న అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుత్తి సబ్ ఇన్స్పెక్టర్ సురేష్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ రామాంజినేయులు,హెడ్ కానిస్టేబుల్ హనుమంతు, కానిస్టేబుల్ శ్రీనివాసుల రెడ్డి, ద్వారకానాథ్, హోం గార్డులు,శ్రీరామ్,మురళి, పీరా, అలాగే మహర్షి దయానంద గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావంతో ఉధృతంగా ప్రవహిస్తున్న భవనాసి వాగు
# వరద ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, ప్రభుత్వ అధికారులు

**పాములపాడు అక్టోబర్ 29 రిపబ్లిక్ న్యూస్:-**
మొంథా తుఫాన్ ప్రభావంతో భవనాసి వాగు వరద ఉధృతితో పాములపాడు మండలంలోని, ఇస్కాల నందీశ్వర ఆలయం దగ్గర, చెలిమిల్లా రహదారిపై ప్రవహిస్తున్న ప్రాంతాలను నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, పంచాయతీరాజ్ శాఖ డిఇ- హెచ్డి.ఈరన్న, మండల స్పెషల్ ఆఫీసర్ రాజు, ఎంపీడీవో ఎం.చంద్రశేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, వెటర్నరీ డాక్టర్ పి.భాస్కర్, ఈ ఓ ఆర్ డి- ఎం.సులోచన, పి ఆర్ ఏఈ- బి.వి.యన్.రాఘవేంద్ర ప్రసాద్, పిఐయు ఇంజనీర్ లు- టి.ఏ. వహీద్ భాష, శ్రీదేవి, వెంకటరమణ, తదితరులు పరిశీలించడం జరిగింది. ఈ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నియోజకవర్గ మండల అధికారులు పాములపాడు, కొత్తపల్లి మండలాలను కలిపే మార్గాలు కంబాలపల్లె గ్రామం నుండి ఇస్కాల గ్రామానికి వెళ్లే మార్గంలో నందీశ్వరాలయం దగ్గర భవనాసి వాగు ఉధృతితో ఆలయము, పంట పొలాలు నీట మునిగి సముద్రంలో నీరు ప్రవహిస్తున్నది. దీని కారణంగా కే.సి. కెనాల్ వృధా నీరు తెలుగు గంగ మీద ఉన్న సూపర్ పాస్ వంతెన ద్వారా భవనాసి వాగుకు వెళ్ళేది, కానీ భవనాసి వరద నీరు రివర్స్ గా ప్రవహిస్తుండడంతో తెలుగు గంగ బ్రిడ్జి మీద, ఇతర ప్రాంతాల ద్వారా ప్రవహించి మొక్కజొన్న, వరి పంటలను ముంచేత్తడం జరిగింది. అదేవిధంగా పాములపాడు నుండి కొత్తపల్లి మండలానికి వెళ్లే చెలిమిల్ల రహదారిపై వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షం కారణంగా



భవనాసివాగు పోటెత్తి వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పాములపాడు కొత్తపల్లి మండలాలలోని దాదాపు 22 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ భవనాసి వాగు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న రహదారులు, పంట పొలాలు జలదిగ్బంధంలో మునిగిపోవడంతో పోలీస్, రెవెన్యూ, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు ఈ ప్రాంతాల గుండా వెళ్ళవద్దు అని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మొత్తానికి గత ఆరు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాల వలన రైతుల పంట పొలాలు నాశనమై, భారీ నష్టాన్ని మిగిల్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాల టిడిపి నాయకుడు మేకల.జాన్ బాబు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆనంద్



**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల పరిరక్షణ, అత్యాచారం నిరోధక చట్టం జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ దగ్గుపాటి ప్రసాద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి నిజమైన బాధితులకు న్యాయం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు స్మశాన వాటికలను ఏర్పాటు చేసేందుకోసం సర్వే చేసి నివేదికలు ఇవ్వాలన్నారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి ఎన్ని ఎఫ్ఐఆర్ లు అయ్యాయి, ఎన్ని ఛార్జ్ షీట్లు దాఖలు చేశారు, ఎన్ని ట్రైల్ లో ఉన్నాయి అనే వివరాలు పూర్తిస్థాయిలో తెలపాలన్నారు. పీజీఆర్ఎస్ కి వస్తున్న ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఉద్యోగాల నియామకాల్లో ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా చట్టం ప్రకారం అమలు చేయాలన్నారు. జిల్లా విజిలెన్స్%ఓ% మానిటరింగ్ కమిటీ సమావేశంలో దృష్టికి వచ్చిన సమస్యలకు సంబంధించి పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.

**సమస్యల పరిష్కారానికి చర్యలు**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు సూచించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. 2019 నుంచి 24 వరకు నమోదైన కేసుల్లో ఛార్జ్ షీటు తొందరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు.

**ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ లో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటుకు కృషి : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**

ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు లేవనెత్తుతున్న సమస్యలను జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారని, ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ లో ఎక్కడైనా ఆర్ఓ ప్లాంట్లు అవసరమైతే వాటిని ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కళ్యాణదుర్గం హాస్టల్లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని, హాస్టల్స్ లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, స్వచ్ఛంద్ర కింద అదనపు టాయిలెట్స్ ఏర్పాటుకు కృషి చేస్తామని, దాతల ద్వారా విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు సమకూరుస్తామన్నారు. ఎక్కడ లా అండ్ ఆర్డర్ సమస్య లేకుండా జిల్లా ఎస్పీ పనిచేస్తున్నారని, జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తాము భాగస్వామ్యం అవుతామన్నారు.

**శానిటేషన్ పై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది : అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

నగరంలో శానిటేషన్ వ్యవస్థ గతం కంటే మెరుగుపడిందని.. దీనిపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గత ఐదేళ్లలో టిడ్కో ఇళ్ల నిర్మాణం సాగలేదన్నారు. గతంలో షాపూర్ జీ-పల్లం జీ 192 ఇళ్ల నిర్మాణం చేపట్టగా.. 30 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. మ్యాక్స్ సంస్థ 2,112 ఇళ్ల నిర్మాణం చేపట్టగా 80 శాతం వరకు పూర్తయ్యాయన్నారు. రెండు వారాల్లో ఈ పనులు పునఃప్రారంభమయ్యేలా చూస్తామన్నారు. సబ్ స్టేషన్ కూడా దాదాపు పూర్తైందన్నారు. మార్చి 31నాటికి 2,300 ఇళ్లు పూర్తయ్యేలా చూస్తామన్నారు. పారిశుద్ధ్యం గురించి కౌన్సిల్ సమావేశంలో కూడా చర్చించామని, మంగళవారం ఉదయం తాను కూడా స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేసినట్టు వివరించారు. ప్రస్తుతం డివిజన్లలో వైసీపీ కార్పొరేటర్లు ఉండటం, ప్రభుత్వం మారిందన్న ఉద్దేశ్యంతో వీటిపై పర్యవేక్షణ లేదన్నారు. దీనిపై అధికారులతో సమావేశం నిర్వహించి.. నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పామన్నారు. బదిలీపై వచ్చిన కార్మికులు సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని.. క్షేత్రస్థాయిలో పని చేయడం లేదన్నారు. దీనిపై ఇక నుంచి పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఎన్టీఆర్ మార్గ్ తో పాటు నగరంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య ఉందని.. దీని గురించి ఎస్పీతో మాట్లాడి.. తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

ఈ సందర్భంగా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు దాస్, యల్లన్న, సాకే చిరంజీవి, ఇమామ్ వలీ, శివకుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి కోర్టులో రెగ్యులర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ని నియమించాలని, పిజిఆర్ఎస్ కు వచ్చిన వారిని తిప్పుకోకుండా సమస్యలు పరిష్కరించాలని, స్మశాన వాటికలు లేని గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ స్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని, వాటికి దారులను ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ హాస్టల్ అభివృద్ధికి సిఎస్ఆర్ ఫండ్స్ లో నిధులు కేటాయించాలని, నగరంలో ఎన్టీఆర్ మార్గంలో శానిటేషన్ ఇబ్బందిగా మారిందని, కనేకల్ ఎస్సీ కాలనీలో స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయాలని, నగరపాలక సంస్థలో ఎస్సీ, ఎస్టీలకు రాజకీయ రిజర్వేషన్లను ఇవ్వాలని, సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలను అందజేయడం పట్ల జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, సోషల్ వెల్ఫేర్ జెడి ఖుష్బూ కొఠారి, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, డిఎస్పీలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రవికృష్ణ, శ్రీనివాస్, మహబూబ్ బాషా, డివిఈఓ వెంకటరమణ నాయక్, జడ్పీ సీఈవో శివశంకర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముద, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, డిఎంహెచ్ఓ ఈబి.దేవి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ వసంతలత, విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టమాటా మందుతాగి మహిళా ఆత్మహత్య



**చౌడేపల్లి అక్టోబర్ 29 రిపబ్లిక్ న్యూస్**
మండలం లోని పెద్దకొండామర్రి గ్రామానీ కి చెందిన దివాకర్ రెడ్డి భార్య పుష్పావతి(27) టమాటా మందుతాగి ఆత్మహత్య చేసుకున్నది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు బుదవారం ఇంట్లో ఎటువంటి గొడవలు లేవని,బుదవారం ఉదయం ఇంటి ఆవరణలో మోనోక్రోటోపాస్ మందు తాగి అపస్మారక స్థితి లో పడిఉండగా కుటుంబ సభ్యులు చూసి చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకొని వచ్చి ప్రథమ చికిత్స అందించారు.పరిస్థితి విషమించడంతో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.అప్పటికే మృతిచందినట్లు అక్కడ వైద్యులు నిర్ధారించారు. ఐతే పుష్పావతి గత కొన్ని రోజులుగా హెర్నియా తో బాదపడుతుందని,వారి కుటుంబ సభ్యులు తెలిపారు.పుష్పావతి మృతదేహాన్ని ఆవిడ పుట్టినిల్లు దేవరగుడిపల్లికి తీసుకొని వచ్చారు. ఈ విషయం పై పోలీసులు కూడా దేవరగుడిపల్లి కి చేరుకుని,విచారణ చేసి వెనుతిరిగారు. గ్రామంలో విషాదచాయలు అములుకున్నాయి.

## ఒకే గ్రామంలో రెండు బోయకొండ గంగమ్మ గుళ్ళు నిర్మాణం





**చౌడేపల్లి అక్టోబర్ 29 రిపబ్లిక్ న్యూస్** మండలం లోని గడ్డంవారిపల్లి గ్రామపంచాయతీ, గడ్డంవారిపల్లి లో ఒకే కులానికి చెందిన గ్రామస్తులు రెండు గ్రూపులుగా చేరి బోయకొండ గంగమ్మ దేవస్థానం ను రెండుగా నిర్మాణాలు చేస్తున్నారు. ఈ విషయమై గ్రామంలో రెండు మూడు సార్లు వివాదాలు జరిగాయి. ఈ నేపథ్యంలో రెండు వర్గాలు పరస్పరం ఒకరి పైన ఒకరు కేసులు కూడా నమోదు చేసుకున్నారు. అయితే ఈ సమస్యను ఒక వర్గంవారు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లగా జిల్లా కలెక్టర్ వారు చౌడేపల్లి తహసీల్దార్, చౌడేపల్లి పోలీస్ వారు గ్రామస్తుల సమక్షంలో విచారణ చేసి రెండుగుళ్ళు నిర్మాణం చేసుకోవడానికి రెండు వర్గాలు ఒప్పుకున్నారు. వారివారి ఆలయనిర్మాణం వారు చేసుకొని, పూజలు చేసుకుంటామని తెలియజేశారు.

## ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ లో మహానంది వాసికి చోటు

**- ఆధ్యాత్మిక కమిటీ వైస్ చైర్మన్ గా భవనాశి వెంకట రమణయ్య**

**- నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాసరావు**



**మహానంది, అక్టోబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల జిల్లా మహానందికి చెందిన ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు భవనాశి వెంకట రమణయ్య ను ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ ఆధ్యాత్మిక కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మహానంది గ్రామానికి చెందిన భవనాశి వెంకట రమణయ్య ఆర్యవైశ్య సంఘంలో చురుగ్గా పాల్గొంటూ మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో పనిచేశారని చెప్పారు. ఆయన సేవలు గుర్తించి ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ ఆధ్యాత్మిక కమిటీ వైస్ చైర్మన్ గా నియమించామన్నారు. భవనాశి వెంకట రమణయ్య ను ఆధ్యాత్మిక కమిటీ వైస్ చైర్మన్ గా నియమించడంతో మహానంది మండల ఆర్యవైశ్య సోదరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భవనాశి వెంకట రమణయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో తన వంతు సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామన్నారు. ఇప్పటికే ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది ఆలయంతో పాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ ఆధ్యాత్మిక కమిటీ లో చోటు కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గుంట్ల రామ్మోహన్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**మహానంది, అక్టోబర్ 29,( రిపబ్లిక్ న్యూస్):**
తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. నందిపల్లె గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాకుమారి గణియా మాట్లాడుతూ తుఫాను తీవ్రతతో రైతులు తీవ్రంగా నష్టపోవడం బాధాకరమన్నారు. గ్రామంలో నష్ట తీవ్రతపై రైతులతో మాట్లాడారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు త్వరితగతిన స్పందించి పంటల నష్ట తీవ్రతను అంచనా వేసి నివేదికలు సమర్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వెంట మహానంది తహాశీల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌలా, వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. గ్రామం లోని ఎస్సీ కాలనీలోకి నీళ్లు వస్తున్నాయని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బాధితులకు అండగా ఉంటాం

**- శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి- నందిపల్లెలో పర్యటించిన ఎమ్మెల్యే బుడ్డా**

తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి తెలిపారు. నందిపల్లె గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ తుఫాను తీవ్రతతో నియోజకవర్గంలోని రైతులు, ప్రజలు నష్టపోవడం ఆవేదన కలిగిస్తుందన్నారు. నియోజకవర్గంలో జరిగిన నష్ట తీవ్రతను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందేలా తన వంతు కృషి చేస్తానని చెప్పారు.





## ముంచిన "మొంథా"

**- వందల ఎకరాల్లో నీట మునిగిన వరి పైరు**

**- గాజులపల్లె రైల్వే స్టేషన్ గ్రామంలో గిరిజనుల ఆకలి తీర్చిన కనమర్లపూడి మస్తాన్ రావు**

**- ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అహర్నిశలు శ్రమించిన మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి**

**- విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా కృషి చేసిన ఏఈ ప్రభాకర్ రెడ్డి**







**మహానంది, అక్టోబర్ 29, (రిపబ్లిక్ న్యూస్)**
మహానంది మండలంలో మొంథా తుఫాన్ బీభత్సం సృష్టించింది. తుఫాను ప్రభావంతో మండల పరిధిలో వరి సాగు చేస్తున్న రైతులతో పాటు మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. మహానంది నుంచి గాజులపల్లె వెళ్లే మార్గంలో ఎంసీ ఫారం దగ్గర ఉన్న పాలేరు వాగు ఉప్పొంగి ప్రవహించింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. నంద్యాల నుంచి మహానంది వెళ్లే దారిలో బుక్కాపురం వద్ద తమ్మడపల్లె ఇంజవాని చెరువు అలుగులు దాటి ప్రవహించడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. నందిపల్లె వద్ద పాలేరు వాగు వంతెన దాటి ప్రవహించింది. దీంతో మహానంది క్షేత్రానికి వచ్చిన భక్తులతో పాటు నంద్యాల పట్టణానికి వెళ్లే వారు మండల కేంద్రమైన తిమ్మాపురం నుంచి అబ్బీపురం, పుట్టుపల్లె వెంగళరెడ్డి పేట మీదుగా నంద్యాలకు వెళ్లాల్సి వచ్చింది. తుఫాను ఉధృతికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రాణ నష్టం కలగకుండా ఉండేందుకు మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి తన సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అహర్నిశలు శ్రమించారు. పాలేరు వాగు వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తెల్లవారుజాము వరకు అక్కడే ఉండి సూచనలు ఇచ్చారు. దీంతో పాటు బుక్కాపురం అలుగు వద్ద, నందిపల్లె వంతెన దగ్గర పోలీసు సిబ్బందిని బందోబస్తు ఉంచి ప్రజలను అప్రమత్తం చేశారు. మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి మహానందిలోనే ఉండి విద్యుత్ శాఖ సిబ్బందిని ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో రాత్రి బస చేయించి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా కృషి చేశారు. గాజులపల్లె రైల్వే స్టేషన్ గ్రామం లోని చెంచు, గిరిజనులకు శ్రీ గంగ, గౌరీ సమేత మరకత లింగేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపకులు కనమర్లపూడి మస్తాన్ రావు ఆహార పదార్థాలను అందించి ఆకలి తీర్చారు. కస్తూర్బా పాఠశాల వద్ద ఉన్న చెంచుల ఇళ్లల్లోకి నీళ్లు చేరడంతో స్థానిక నాయకులు, అధికారులు వారికి భోజనం ఏర్పాట్లు చేపట్టారు. తమ్మడపల్లె, బొల్లవరం గ్రామాల పరిధిలో వరి పైరు వందల ఎకరాల్లో నీట మునిగింది.

